teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 148 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణలో మరో కొత్త రైల్వే లైన్

**రూ.137 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం**



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో కొత్త రైల్వే లైన్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పనుల్లో వేగం పెరగనుంది. ఈ మేరకు రైల్వే లైన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.137 కోట్లు విడుదల చేసింది. కొత్తపల్లి నుంచి వేములవాడ మధ్యలో ట్రాక్ నిర్మాణానికి కావాల్సిన భూసేకరణకు కరీంనగర్ జిల్లా యంత్రాంగం తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రాజెక్టు 2025 మార్చి నాటికి పూర్తి చేయా లని లక్ష్యం పెట్టుకున్నారు.

# ఎమ్మెల్యేలకు సీఎం వార్నింగ్

**జాగ్రత్తగా మెలగాలని వారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హితవు**

**పార్టీలోని కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటూ ఫైర్**

**ప్రతి ఎమ్మెల్యే ప్రజలను కలిసేందుకు సమయం ఇవ్వాలి**

కాంగ్రెస్ పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నార న్నారు. జాగ్రత్తగా మెలగాలని వారికి సీఎం హితవు పలికారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రతి ఎమ్మెల్యే సాయంత్రం 4.00 గంటల నుంచి 6.00 గంటల వరకు నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు సమయం కేటాయించాలని పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. బీసీ జనగణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు

మిగతా 2 లో








# ఇంత అన్యాయమా రేవంత్‌రెడ్డి..?

**5నెలల గర్భవతి.. కొంత సమయం ఇవ్వండంటూ వేడుకోలు**

**హైడ్రా కూల్చివేతల మధ్య గరీబోడి ఆవేదన**



హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): హైడ్రా కూల్చివేతలు పేదోళ్ల పొట్ట గొడుతున్నవి అంటూ పలు ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. తిండి తిప్పలు మాని, ఆరు గాలం శ్రమించి పైసా పైసా కూడబెట్టుకొని కట్టుకున్న ఇల్లు కండ్ల ముందే నేలటమట్టం అవుతుంటే పేదోళ్ల కన్నీళ్లు వరదలై పారుతున్నాయి. సమయం.. సందర్భం లేకుండా

మిగతా 2 లో

## తెలంగాణలో సవాళ్ల రాజకీయం వేరే లెవల్

**హైకోర్టు సీజే దగ్గరకి పోదాం.. సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేయిద్దాం**

**మంత్రి పొంగులేటి ఛాలెంజ్‌ను స్వీకరించిన కేటీఆర్**

**వ్యాఖ్యలు అవాస్తవమైతే రాజకీయ సన్యాసం తీసుకుంటా**



హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ఓపెన్ ఛాలెంజ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన వ్యాఖ్యలు అవాస్తవం

మిగతా 2 లో




## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

**80శాతం పైగా ఎయిర్ టెల్ కస్టమర్లే**

**ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కు చెందిన 190 మంది ఫోన్ల ట్యాప్**

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆదివారం పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలువురు ముఖ్య నేతలే

మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు

**నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు**

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. శనివారం పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ మళ్లీ కీలక ప్రకటన

మిగతా 2 లో




## హెచ్ఎండీఏలో పేరుకుపోతున్న ఫైళ్లు దేనికి సంకేతం

**కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లంచావతారాలు**

**ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ప్రశ్నించిన కేటీర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లంచావతారాలు చెలరేగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సాక్షాత్తూ రేవంత్ రెడ్డి వద్ద ఉన్న మున్సిపల్ శాఖ పరిధిలోని హెచ్ఎండీఏలో భారీ ఎత్తున పేరుకుపోతున్న ఫైళ్లు దేనికి సంకేతం అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కారణాలు లేకుండా ఫైళ్లను అధికారులు తమవద్దే ఎందుకు తొక్కిపెడుతున్నారని నిలదీశారు. దీని వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో ప్రజలు తెలుసుకోవాలన్నారు. అనుమతుల్లో అవినీతి

మిగతా 2 లో

## హైదరాబాద్‌లో ఎన్ఐఏ అధికారులు సోదాలు

**సుమారు గంటపాటు తనిఖీలు**




హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ఇటీవల ఢిల్లీలో ఉగ్రవాది రిజ్వాన్ అరెస్ట్ అయిన క్రమంలో హైదరాబాద్‌లో ఎన్ఐఏ అధికారులు సోదాలు చేశారు. ఆదివారం (సెప్టెంబర్ 22) సైదాబాద్ పరిధిలోని శంఖేశ్వర్ బజార్‌లోని గ్రీన్ వ్యూ అపార్టుమెంట్‌లో సోదాలు చేశారు ఎన్ ఐఏ అధికారులు. సుమారు గంటపాటు తనిఖీలు నిర్వహించారు. ఇటీవల ఢిల్లీలో అరెస్ట్ అయిన ఉ గ్రవాది రిజ్వాన్ అబ్దుల్ గ్రీన్ వ్యూ అపార్టుమెంటులో నివాసం ఉన్నట్లు విచారణలో తేలడంతో ఆదివారం ఎన్ఐఏ అధికారులు ఈ అపార్టుమెంటులో సోదాలు నిర్వహించారు. రిజ్వాన్‌ను

మిగతా 2 లో




## బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ

**బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు**

బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ పెట్టాలనే డిమాండ్లు వస్తున్నాయని, తప్పకుండా పార్టీ పెడతామని రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ పార్టీ ప్రతిపాదన పరిశీలనలో ఉందని, సమయం కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ఆదివారం హైదరాబాద్‌లో అఖిలపక్ష, బీసీ కులసంఘాల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, టీ కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌తో పాటు పలువురు బీసీ కులసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో 10 మంది బీసీలు పార్టీ పెట్టినా సక్సెస్ కాలేకపోయారని గుర్తుచేశారు. కానీ

మిగతా 2 లో



## హెచ్‌ఐవీ నియంత్రణకు వారం వ్యవధిలో రెండు డోసుల టీకా

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా ఏటా పది లక్షల మంది హెచ్ఐవీ మహమ్మారి బారినపడుతున్నారు. వేలాదిమంది మరణిస్తున్నారు. రోగ నిరోధక శక్తికి దొరకకుండా హెచ్ఐవీ వైరస్ తరచూ మ్యుటేషన్‌కు లోనవుతుండటంతో ఈ వ్యాధిని నయం చేయడం కుదరట్లేదు. శక్తిమంతమైన ఔషధాలు, ఇప్పటికే

మిగతా 2 లో



## హెచ్‌ఎండీఏ అధికారులతో హైడ్రా కమిషనర్ సమావేశం

**ప్రస్తుత పరిస్థితిపై సర్వే ద్వారా నివేదిక కోరిన కమిషనర్**

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): చెరువుల పరిరక్షణ, నీటి వనరుల అభివృద్ధి, పచ్చదనం వంటి అంశాలపై హెచ్ఎండీఏ అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం సమావేశమయ్యారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువుల వాస్తవ పరిధి,

మిగతా 2 లో



## తెలంగాణకు చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే

**వచ్చే సారి రాష్ట్రానికి బీసీ వ్యక్తే సీఎం**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంట్రెస్టింగ్ కామెంట్స్**

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణకు చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని, వచ్చే సారి రాష్ట్రానికి బీసీ వ్యక్తే సీఎం అవుతారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. 2028 ఎన్నికల్లో బీసీ బిడ్డనే తెలంగాణ ముఖ్యంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మిగిలిన ఆరు మంత్రి పదవులు కూడా బీసీలకేనని పేర్కొన్నారు. గతంలో లాగా

మిగతా 2 లో

## పరకాలకు వస్తా.. కార్యకర్తల బాగోగులు చూస్తా

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వాఖ్యలు



హన్మకొండ జిల్లా, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): కొద్దిరోజుల్లోనే పరకాల నియోజకవర్గానికి వస్తానని ఇక్కడి కార్యకర్తల బాగోగులు చూస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం వివిధ కార్యక్రమాలరీత్య భూపాలపల్లి నియోజకవర్గానికి వెళ్లి తిరిగి వస్తుండగా పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆయనకు పరకాలలో బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు పార్టీకి చెందిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రామన్న పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ శాలువాతో సన్మానించారు. కార్యకర్తలతో ఆయన అక్కడే కొద్దిసేపు మాట్లాడారు. పరకాల లోని పార్టీ నాయకులు కార్యకర్తల బాగోగులను ఆయన నాయకులను అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజులలోనే పరకాల వస్తానని కార్యకర్తల మంచి చెడులు తెలుసుకుంటానని అధైర్య పడవద్దు అని పార్టీ శ్రేణులలో ధైర్యాన్ని నింపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక కుటుంబ వలె కలిసిమెలిసి ఉండాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజులు నిరంజన్, రాంబాబు, సూర్యదేవర సదానందం తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంత అన్యాయమా రేవంత్ రెడ్డి..?

మొదటి పేజీ తరువాయి

దూసుకొస్తున్న బుల్డోజర్లు వారి జీవితాలను చెల్లా చెదురుచేస్తున్నాయి. తాజాగా ఆదివారం రెండు వేర్వేరు ప్రాంతాల్లో హైడ్రా కూల్చివేతలతో కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాలన్నీ గరీబోడి ఆవేదన.. రోదనలతో ప్రతిధ్వనించాయి. ఇంత అన్యాయమా రేవంత్ రెడ్డి.. మీరు వస్తే బాగుంటుందని నేను కూడా మీకు ఓటేసిన. కానీ, ఇట్లా చేస్తావనుకోలే. సామాన్లు తీసుకునేందుకు మాకు కొంత టైం ఇవ్వండి. మా కోడలు ఐదు నెలల గర్భవతి ఉన్నఫళంగా వెళ్లమంటే ఎక్కడికి వెళ్లాలని ఓ మహిళ బోరున విలపిస్తూ ప్రభుత్వాన్ని వేడుకున్నదృశ్యం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది. నిరాహార దీక్ష చేసి కేసీఆర్ నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తే.. అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి పేదలను పీడిస్తున్నారంటూ.. బాధితులు గగ్గోలు పెట్టారు. తమ బతుకులు రోడ్డుపై పడుతున్నా.. ముఖ్యమంత్రి కనికరించడం లేదని కన్నీరుపెట్టుకున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

మొదటి పేజీ తరువాయి

టార్గెట్ గా ఈ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలుస్తోంది. అప్పటి తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, మిత్రులు, అనుచరుల ఫోన్లను అలాగే బీజేపీ ముఖ్య నేత ఈటెల రాజేందర్ ఫోన్ తోపాటు, ఆయన గన్ మెన్, పీఆర్ఓ, సెక్యూరిటీల ఫోన్లు ట్యాపింగ్ గురైనట్టు విచారణలో తేలింది. 4 నెలల్లో 4500 ఫోన్లను ట్యాప్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 80శాతం పైగా ఎయిర్ టెల్ కస్టమర్లు ఉన్నారు. ఎన్నికలకు 15 రోజుల ముందు కాంగ్రెస్ కు చెందిన 190 మంది ఫోన్లను ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రణీత్ రావు ట్యాప్ చేయించారని వెల్లడైంది. అనంతరం ట్యాప్ చేసిన 340 జీబీకి చెందిన భారీ సమాచారాన్ని ధ్వంసం చేసినట్టు వెలుగులోకి వచ్చింది.

## హైదరాబాద్‌లో ఎన్ఐఏ అధికారులు సోదాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌కు తీసుకొచ్చి గ్రీన్ వ్యూ అపార్టుమెంట్‌లో సోదాలు చేశారు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు. ఆగస్టులో ఉగ్రవాది రిజ్వాన్ అబ్దుల్‌ను ఢిల్లీలో అరెస్ట్ ఎన్ఐఏ చేసింది. ఐసిస్‌తో సంబంధం ఉన్న మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ రిజ్వాన్. ఐసిస్ పూణెలో మాడ్యుల్‌లో భాగంగా పనిచేస్తున్న రిజ్వాన్ అబ్దుల్ ఢిల్లీలోని గంగా బక్ష్ మార్గ్ వద్ద అరెస్ట్ చేశారు. అరెస్ట్ సమయంలో రిజ్వాన్ వద్దా 30 బోర్ పిస్టల్, మూడు లైవ్ కాట్రిడ్జ్‌లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు ఎన్ఐఏ అధికారులు. ఢిల్లీలోని స్పెషల్ సెల్ పోలీస్ స్టేషన్‌లో రిజ్వాన్‌పై కేసు నమోదు చేశారు. గతంలో రిజ్వాన్ తలపై రూ.3 లక్షల నజరానా కూడా ప్రకటించారు పోలీసులు.

**హెచ్ఎండీఏలో పేరుకుపోతున్న ఫైళ్లు దేనికి సంకేతం**

నిరోధించేందుకు కేసీఆర్ ప్రభుత్వం టీఎస్-బీపాస్ తెచ్చిందని చెప్పారు. అంతటి పారదర్శక విధానాన్ని కూడా రేవంత్ సర్కారు తుంగలో తొక్కి విచ్చలవిడి అవినీతిని ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పెద్దలకు అమ్యామ్యాల కోసమే కాంగ్రెస్ సర్కార్ సామాన్య ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## హెచ్ఐవీ నియంత్రణకు వారం వ్యవధిలో రెండు డోసుల టీకా

మొదటి పేజీ తరువాయి

అందుబాటులోకి వచ్చిన ఏడు వ్యాక్సిన్ డోసులతో ప్రభావం కూడా అంతంత మాత్రంగానే ఉన్నది. దీంతో అమెరికాలోని ఎంఐటీ పరిశోధకులు హెచ్ఐవీ నియంత్రణకు ఓ టీకాను అభివృద్ధి చేశారు.

**వారం వ్యవధిలో రెండు డోసులు**

హెచ్ఐవీ నియంత్రణ కోసం ఈ టీకాను వారం వ్యవధిలో రెండు మోతాదులుగా ఇస్తారు. తొలి డోసులో 20 శాతం వ్యాక్సిన్‌ను, రెండో డోసులో 80 శాతం వ్యాక్సిన్‌ను రోగికి వేస్తారు. స్వల్ప వ్యవధిలో ఇచ్చే ఈ రెండు డోసులతో వైరస్ మ్యుటేషన్ జరిగేలోగా టీకా తన పనిని చేస్తుందని, రోగ నిరోధక వ్యవస్థను కూడా ఉత్తేజితం చేస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో సానుకూల ఫలితాలు వచ్చినట్టు వెల్లడించారు.

## హెచ్ఎండీఏ అధికారులతో హైడ్రా కమిషనర్ సమావేశం

మొదటి పేజీ తరువాయి

సరిహద్దులు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధి, ప్రస్తుత పరిస్థితి గురించి సర్వే చేసి నివేదిక ఇవ్వాలని హెచ్ఎండీఏ అధికారులకు రంగనాథ్ సూచించినట్టు తెలిసింది. ఈ చెరువులపై సర్వే చేసే బాధ్యతలను ఎన్సీపీఈ కన్సల్టెన్సీకి అప్పగించారని సమాచారం. ఈ సమావేశానికి కన్సల్టెన్సీ ప్రతినిధులు కూడా హాజరయ్యారని తెలిసింది. హెచ్ఎండీఏ పరిధిలోని ప్రతి చెరువుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన నివేదిక అందించాలని కోరినట్టు అధికారులు చెబుతున్నారు. భారీవర్షం నేపథ్యంలో బేగంపేట్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం తనిఖీ చేశారు. వాటర్ లాగింగ్ పాయింట్లను పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండ వాటర్ లాగింగ్ పాయింట్లను క్లియర్ చేయాలని డీఆర్ఎఫ్ టీములను రంగనాథ్ ఆదేశించారు. వర్షపు నీరంతా డ్రెయినేజీలోకి వెళ్లడంలేదని, డ్రెయినేజీలోంచి నీరంతా బయటికి వస్తోందని రంగనాథ్ తెలిపారు. వర్షపు నీరంతా హుస్సేన్ సాగర్ లోకి వెళ్లాల్సిన చోట ఈ సమస్య ఉందన్నారు.

## తెలంగాణకు చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే


మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు బీసీలు లేరని మాలో చైతన్యం వచ్చిందన్నారు. కులాలు వేరు అయినా మేమంతా బీసీలమేనని మోటిషవేనల్ కామెంట్స్ చేశారు. నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్డీకాపూల్‌లోని ఓ హోటల్‌లో బీసీ డిమాండ్స్‌పై అల్ పార్టీ క్యాస్ట్ అసోసియేషన్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాజకీయాలు, ఉద్యోగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని లెక్క ప్రకారం దక్కాల్సిన ఫలాలు బీసీలకు అందడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో పాటు బీసీ డిక్లరేషన్‌లోని హామీలు అమలు బాధ్యత నేను తీసుకుంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్టులన్నీ అగ్ర కులాల వ్యక్తులకే దక్కుతున్నాయని బీసీలలో కాంట్రాక్టర్లే లేరా అని ప్రశ్నించారు. బ్యాంకుల్లో బీసీలపై 3 లక్షల ముప్పై ఏడు కోట్ల రూపాయల అప్పు ఉందని అసలు ఈ అప్పు ఎందుకు చేశారో కూడా తెలియదన్నారు. గత పాలకుల కారణంగానే ఈ అప్పు అయ్యిందంటున్నారు. అసలు దీనికి బాధ్యులు ఎవరని క్వశ్చన్ చేశారు.

## శారీరక దండనకు గురిచేయడం విద్యలో భాగం కాదు

### దండన పిల్లల గౌరవానికి భంగం: ఛత్తీస్‌గఢ్ హైకోర్టు

(తీన్మార్ న్యూస్ లీగల్ పాయింట్)
క్రమశిక్షణ పేరుతో పాఠశాల విద్యార్థులను శారీరక హింసకు లేదా శారీరక దండనకు గురిచేయడం క్రూరమైనదని మరియు విద్యలో భాగం కాదని చత్తీస్‌గఢ్ హైకోర్టు పేర్కొంది. విద్యార్థి సూసైడ్ నోట్‌లో పేర్కొన్న కాన్వెంట్ స్కూల్ టీచర్‌పై దాఖలైన క్రిమినల్ కేసును కొట్టివేయడానికి నిరాకరిస్తూ, క్రమశిక్షణా చర్యల యొక్క అనుమతించదగిన పరిమితులపై కోర్టు ఈ వ్యాఖ్య చేసింది. చిన్నగా ఉండటం వల్ల పెద్దవారి కంటే తక్కువ మనిషిగా మారడం లేదని చీఫ్ జస్టిస్ రమేశ్ సిన్హా, జస్టిస్ రవీంద్ర కుమార్ అగర్వాల్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. శారీరక దండన పిల్లల గౌరవానికి భంగం కలిగిస్తుంది మరియు విద్యలో భాగం కాదని కోర్టు పేర్కొంది. "శారీరక దండన పిల్లల గౌరవానికి తగ్గట్టుగా లేదని కూడా మనకు కనిపిస్తుంది. అంతేకాకుండా, క్రమశిక్షణ లేదా విద్య పేరుతో పాఠశాలలో పిల్లలను శారీరక హింసకు గురిచేయడం దారుణం. పిల్లవాడు అమూల్యమైన జాతీయ వనరు అయినందున క్రూరత్వంతో కాకుండా సున్నితత్వం మరియు శ్రద్ధతో పోషించబడాలి మరియు హాజరు కావాలి. పిల్లలను సంస్కరించినందుకు శారీరక దండనకు గురిచేయడం విద్యలో భాగం కాదు. అతనికి, అతని శరీరం మరియు మనస్సులో లెక్కించలేని హాని కలిగిస్తుందని కోర్టు పేర్కొంది.



**చీఫ్ జస్టిస్ రమేష్ సిన్హా, జస్టిస్ రవీంద్ర కుమార్ అగర్వాల్**

శారీరక దండన రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఉల్లంఘనే
బాలలపై శారీరక దండన విధించడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా హామీ ఇవ్వబడిన అతని జీవించే హక్కుకు అనుగుణంగా లేదని కూడా స్పష్టమైంది. ఒక పెద్ద కాన్వాస్‌లో, జీవించే హక్కు అనేది జీవితానికి అర్థాన్ని ఇచ్చే మరియు చేస్తుంది. ఇది ఆరోగ్యకరమైనది మరియు జీవించడానికి విలువైనది అని అర్థం, ఆర్టికల్ 21లో పొందుపరచబడిన జీవించే హక్కు కంటే ఇది గౌరవప్రదంగా ఉంటుందని కోర్టు పేర్కొంది. సుర్గుజా జిల్లాలోని ఒక కాన్వెంట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్న క్రిస్టియన్ క్యాథలిక్ సన్యాసిని (పిటిషనర్) పై దాఖలైన ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది.
6వ తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన తర్వాత స్వాధీనం చేసుకున్న సూసైడ్ నోట్‌లో పిటిషనర్ పేరు ఉంది. పిటిషనర్ ఆరో తరగతి విద్యార్థిని మరియు ఆమె సహవిద్యార్థులు తరగతిని దాటవేస్తున్నట్లు గుర్తించిన తరువాత వారిని హెచ్చరించినట్లు తెలిసింది. సాధారణ క్రమశిక్షణా విధానం వలె వారి విద్యార్థి ఐడిని మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు సన్యాసిని పేర్కొన్నారు. సూసైడ్ నోట్‌లో కూడా టీచర్ పేరు ఎందుకు వచ్చిందో వివరించలేదని ఆమె న్యాయవాది వాదించారు. అయితే, పిటిషనర్ (టీచర్) ప్రవర్తన చాలా కఠినంగా ఉందని విద్యార్థి సాక్షుల వాంగ్మూలాలు విద్యార్థులకు మానసిక గాయం కలిగించాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందించింది.

భారతీయ నరగ్రిక్ సురక్ష సంహితలోని సెక్షన్ 528 (ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయడం) కింద అధికారాలను అమలు చేస్తున్నప్పుడు ప్రస్తుత దశలో ఆరోపణలు అబద్ధమా కాదా అనే దానిపై దర్యాప్తు చేయలేమని కోర్టు పేర్కొంది. కేసులోని వాస్తవాల వివాదాస్పద ప్రశ్నలను ఈ దశలో నిర్ధారించలేము మరియు తీర్పు చెప్పలేము నిందితుడి రక్షణను రుజువు చేయడానికి సాక్ష్యాలు అవసరం అని కోర్టు పేర్కొంది. అందువల్ల, పిటిషన్‌ను కొట్టివేసింది మరియు కేసును రద్దు చేయడానికి నిరాకరించింది. కాన్వెంట్ స్కూల్ టీచర్ (పిటిషనర్) తరపున న్యాయవాదులు దేవర్షి ఠాకూర్, రజత్ అగర్వాల్ వాదనలు వినిపించారు.



K.Vishwanath
M.Sc,MA,B.Ed, LLB
Advocate cell:9603139387

## ఎమ్మెల్యేలకు సీఎం వార్నింగ్



మొదటి పేజీ తరువాయి



జరుగుతాయన్నారు. త్వరలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్డు ఆధారంగానే ఆ ఫ్యామిలీకి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టే విధంగా సన్నద్ధంగా ఉండాలని పార్టీ ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సీఎల్పీ సమావేశంలో పీసీసీ కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ప్రకాశ్ గౌడ్ తదితరులు సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. సీఎంగా, పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కొనసాగుతు వస్తున్నారు. అలాంటి వేళ.. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించింది. ఆ క్రమంలో బీసీ వర్గానికి చెందిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. దాంతో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఆయన ఇటీవల బాధ్యతలు చేపట్టారు. అయితే కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం అనంతరం సీఎల్పీ సమావేశం జరగడం చాలా కాలంగా ఓ అనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. ఇక 2021లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి కాంగ్రెస్ పార్టీని ఆయన ప్రజల్లోకి తీసుకు వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను సైతం ఆయన తన వాగ్దాటితో వివిధ సభల్లో ఎండగట్టారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి.. బీఆర్ఎస్‌ను ప్రతిపక్షానికి పరిమితం చేసిన విషయం విధితమే.

## తెలంగాణలో సవాళ్ల రాజకీయం వేరే లెవల్

మొదటి పేజీ తరువాయి



అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ ఈ కామెంట్స్ చేశారు. దీంతో తెలంగాణలో సవాళ్ల రాజకీయం వేరే లెవల్‌కు వెళ్లింది. నేను ఆరోపించిన దాంట్లో తప్పు జరగలేదని సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా. శనివారం ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని చెప్పారు. మంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రండి. మీరు, నేను హైకోర్టు సీజే దగ్గరకి పోదాం. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఎం జరగలేదు అంటే నేను రాజకీయ సన్యాసం చేస్తా. హైకోర్టు సీజే దగ్గరికి రాడానికి మంత్రికి ఇబ్బంది ఉంది అంటే డేట్, టైం ఫిక్స్ చేయండి. ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదాం. సీవీసీకి ఇద్దాం. ఒకటే చెప్తున్న మంత్రికి, ముఖ్యమంత్రికి ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయండి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు నేను ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నా మేం పిలిచిన టెండర్ల విలువ రూ. 8,888 కోట్లు కాదు. ఒకవేళ రూ. 8,888 కోట్లయితే, నేను రాజీనామా చేస్తా. ఆ టెండర్లు రూ.3516 కోట్లు మాత్రమే అయితే నువ్వు రాజీనామా చేస్తావా కేటీఆర్? మీ ఎమ్మెల్యేలంతా కాదు మీరు ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తారా? శోధ కంపెనీకి చెందిన సుజన్ రెడ్డి నాపై పోటీ చేసిన ఉపేందర్ రెడ్డి అల్లుడు. బీఆర్ఎస్ హయాంలో సుజన్ రెడ్డికి పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టులో పనులిచ్చారు. ట్యాక్సులతో కలుపుకుని టెండర్ల విలువ రూ. 8,888 కోట్లున్నా నేను రాజీనామా చేస్తా. లేదంటే కేటీఆర్ రాజీనామా చేయాలి అని మంత్రి పొంగులేటి ఇటీవల వ్యాఖ్యానించారు. ట్విట్టర్‌లో షో చేస్తే కాదు కేటీఆర్ విమర్శ చేయడానికి ముందు కనీస ఆధారాలు చూపండి. నా ఛాలెంజ్‌ను స్వీకరిస్తే ఏ సమయానికి రావాలో వస్తా. మీరు చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపండి. మీరు చెప్పింది నిజమైతే కరెక్ట్ ఫార్మాట్‌లో నేను రాజీనామా చేస్తా. మీరు చెప్పింది తప్పయితే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయాలి అని మంత్రి పొంగులేటి ఛాలెంజ్ చేశారు. దానిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా స్పందించారు.

## బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ

మొదటి పేజీ తరువాయి

ఈసారి తాము సరైన సమయం చూసి పార్టీ పెడతామన్నారు. ప్రభుత్వం కులగణన సమగ్రంగా చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో బీసీల పోరాటాన్ని వక్రీకరించారని, ఈ సారి మన రిజర్వేషన్లు సాధించుకోకపోతే రిజర్వేషన్లే లేకుండా చేస్తారని హెచ్చరించారు. రిజర్వేషన్ల పెంపుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు రాజ్యాంగ సవరణ కోసం బీజేపీ ప్రభుత్వం దిగి రావాలన్నారు.

**భారీ ఉద్యమం రాబోతోంది**

కులగణన విషయంలో ప్రభుత్వం జీవో ఇస్తే ఆ జీవోపై వారి తరఫున వాళ్లే మళ్లీ హైకోర్టుకు వెళ్లే ప్రమాదం ఉందని కృష్ణయ్య హెచ్చరించారు. అందువల్ల అలాంటి పరిస్థితే వస్తే ఎలా వ్యవహరించాలనే విషయాన్ని ముందుచూపుతో ఆలోచన చేయాల్సిన అవసరం ఉదన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్లోని లోకల్ బాడీ ఎన్నికలపై సుప్రీంకోర్టులో కేసు నమోదైతే అన్ని కేసుల్లో బీసీలకు వ్యతిరేకమైన తీర్పే ఇచ్చారని చెప్పారు. తెలంగాణలోనూ ఇటువంటి ప్రమాదం ఉందని, అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. అవసరం అయితే రాష్ట్రంలో బంద్ నిర్వహిస్తామన్నారు. ఓ భారీ ఉద్యమం వస్తే తప్ప రిజర్వేషన్లు సాధ్యం కావన్నారు. గతంలో మండల్ కమిషన్ సమయంలోనూ 25శాతం మేర రిజర్వేషన్లను సుప్రీంకోర్టు కొట్టివేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు పెట్టిందని గుర్తుచేశారు. 2004లో బీసీ ఉద్యమం రావాల్సి ఉన్నా తెలంగాణ ఉద్యమంతో వెనక్కి వెళ్లిందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్ల కోసం పెద్ద ఉద్యమమే రాబోతున్నదని ఆ సెగ కేంద్ర ప్రభుత్వం వరకు తాకబోతున్నదన్నారు. ఒక్కరోజులో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చిన కేంద్రం బడుగుబలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని సవరించలేదా? అని ప్రశ్నించారు. బిడ్డా మీరే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి పదవులు అనుభవిస్తూ బీసీలను ఓటర్లుగా మాత్రమే చూస్తారా? అని మండిపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

చేసింది. బంగాళాఖాతంలో, తూర్పు-పశ్చిమ గాలి విచ్ఛిన్నతిలో కేంద్రీకృతమై, మధ్య ట్రోపోస్పియర్ స్థాయిల వరకు ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. శనివారం పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈరోజు వాయువ్య మరియు దాని పరిసర పశ్చిమ -మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది. వచ్చే మూడు, నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో కొన్ని జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని 29 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి, నాగర్ కర్నూల్, ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కొమురం భీమ్, మెదక్, మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, భువనగిరి జిల్లాలో మోస్తరు వర్షం నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. కొన్ని చోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# కశ్మీరీ మనోభావాలకు కాలపరీక్ష

రాష్ట్ర హోదా కోల్పోయిన తర్వాత లడఖ్ రహిత జమ్మూకశ్మీర్ ఒక కేంద్రపాలిత ప్రాంతమైంది. ఎప్పట్లాగే జమ్మూ, కశ్మీర్ ఈ రెండు ప్రాంతాలు వైవిధ్య రాజకీయ స్వభావాన్నే ఇంకా కనబరుస్తున్నాయి. కశ్మీర్‌లోయ ప్రధానంగా నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి)కి పట్టున్న ప్రాంతం కాగా, జమ్మూ ప్రాంతంపై బిజెపికి పట్టుంది. 2014 ఎన్నికల తర్వాత నాటకీయ పరిణామాల్లో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పరచి, 2018 వరకు నడిపిన బిజెపి, పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ (పిడిపి)ల మధ్య ఇపుడు ఎన్నికల పొత్తేమీ లేదు. విడివిడిగానే పోటీ చేస్తున్నాయి. పిడిపి నిజానికి, కాంగ్రెస్ పరోక్ష నాయకత్వంలోని 'ఇండియా' విపక్ష కూటమిలో ఉంది. నిన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌సి లాగే పిడిపి కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుంది. ఇప్పుడా బంధం లేదు. సీట్ల ఒప్పందంతో ఎన్‌సి కాంగ్రెస్‌లు కలిసి పోటీ చేస్తున్నాయి. ఇక్కడొక ఆసక్తికర అంశముంది. ఈ కూటమి జమ్మూలో, బిజెపి కశ్మీర్‌లో ఏ మేరకు అదనపు ప్రభావం చూపగలవు? అన్నది స్థూలంగా రేపటి ఎన్నికల ఫలితాల మొగ్గును నిర్ణయిస్తుంది. 2002 ఎన్నికల గెలుపు తర్వాత పిడిపి ఒక శక్తిగా ఎదిగినా, ఎన్‌సికి ఉన్నంత పార్టీ యంత్రాంగం వ్యవస్థ దానికిలేవు. పైగా సంకీర్ణ ప్రభుత్వం (2014–18) నడిపిన తర్వాత పిడిపి బలహీనపడిపోయినట్టు, లోక్‌సభ ఎన్నికల్లో వారి ఆధిక్యత 5 అసెంబ్లీ స్థానాలకు పడిపోవడాన్ని బట్టి తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో కశ్మీర్‌లోని రెండు స్థానాలు శ్రీనగర్, అనంతనాగ్ ఎన్‌సి గెలిస్తే, బారాముల్లా నుంచి ఎన్‌సి నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ ఫరూఖ్‌ను, జైలు నుంచే పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి ఇంజనీర్ రషీద్ ఓడించారు. బెయిల్‌పైన వచ్చి, ఆయనిపుడు ప్రచారం చేస్తున్నారు. అది ఎవరి అవకాశాలకు దెబ్బ? అన్నది చర్చనీయాంశమే! ఉదమ్‌పూర్‌తో సహా జమ్మూ ప్రాంతపు రెండు స్థానాలు బిజెపి నెగ్గింది. నిన్నటి ఎన్నికల్లో ఎన్‌సి (36), కాంగ్రెస్ (7) సాధించిన ఆధిక్య అసెంబ్లీ స్థానాలను కలిపితే 43. అంటే, రేపటి ఎన్నికల్లో కొంత శ్రమిస్తే మ్యాజిక్ నంబర్ 46/ 90 చేరుకోవడం ఈ కూటమికి సాధ్యపడొచ్చు! ఇప్పటి వరకున్న సమాచారం, సంకేతాలను బట్టి ఈ కూటమికే ఆధిక్యత కనిపిస్తోంది. పిడిపితో పాటు అప్నీ (ఎపిఎన్‌ఐ), గులామ్‌నబీ ఆజాద్ నేతృత్వంలోని డెమోక్రాటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డిపిఎపి), సాజాద్‌లోనేకు చెందిన 'పీపుల్స్ కాన్ఫరెన్స్' వంటి చిన్నా చితకా పార్టీలున్నా%ొ% వాటి ప్రభావం అంతంతే!

మంత్రానికి చింతకాయలు రాలనట్టే అభివృద్ధికి ఓట్లు పడవా? అంటే, అది సందర్భాన్ని బట్టి ఉంటుంది. గత అయిదేళ్లలో జమ్మూకశ్మీర్‌లో జరిగిన అభివృద్ధి, ఏ ప్రమాణాలతో కొలచినా ఎన్నదగిందే! కేంద్ర రాష్ట్ర పథకాలతో కలిపి, పెద్ద మొత్తం నిధులు వెచ్చించి వివిధ పనులు చేపట్టారు. అందులో ఇప్పటికే కొన్ని మొదలైతే, ఇంకొన్ని ప్రణాళికలో ఉన్నాయి. అందుకే, బిజెపి ఈ అంశానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ప్రచారం చేస్తోంది. అధికరణం 370 ఎత్తివేసిన తర్వాత భూఉపరితల రైలు విమాన మార్గాలను కలిపే రవాణాతో పాటు ఇతర మౌలిక సదుపాయాల వృద్ధిలో, ప్రయివేటు పెట్టుబడులు రాబట్టి ఉద్యోగఉపాధి అవకాశాలు పెంచడంలో, పట్వారీ వ్యవస్థను వదిలించుకొని ల్యాండ్ రికార్డులను డిజిటలైజ్ చేయడంలో, సరిపడా విద్యుత్ ఉత్పత్తిలో%ొ% ఇలా పలు రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించినట్టు గణాంకాలతో వివరిస్తోంది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన అమలులో దేశంలోనే జమ్మూకశ్మీర్ అగ్రగామిగా ఉంది. అయిదేళ్లలో ప్రత్యక్షంగా ప్రభుత్వ ఉద్యోగాలు 43 వేలు ఇస్తే, ఒక్క 2023 24 లోనే 1.2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్టు కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి. పబ్లిక్ సర్వీసెస్ గ్యారెంటీ చట్టం తీసుకువచ్చి, 1100 సేవల్ని ఆన్‌లైన్ చేసిన తర్వాత, పౌరుల సౌలభ్యం పెరగటమే కాక అవినీతి రమారమి తగ్గినట్టు పాలకపక్షం ప్రచారం చేస్తోంది. విమాన రోడ్డు రైల్ మార్గాల మధ్య సమన్వయం పెంచి చేపట్టిన పలు ప్రాజెక్టులకు రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించారు. శ్రీనగర్ నుంచి జమ్మూ రావాలంటే 8 గంటలు పట్టేది, ఇప్పుడు 5 గంటల్లో హాయిగా వచ్చేస్తున్నారు. ఇది వరకు రోజూ సగటున జమ్మూ నుంచి అయిదారు, శ్రీనగర్ నుంచి 20 22 విమానాలు మాత్రం ఎగి రేవి. ఇప్పుడు%ొ% రోజూ జమ్మూ నుంచి 48, శ్రీనగర్ నుంచి 140 విమానాలు తిరుగుతున్నాయి. ప్రజల భాష కూడా మారింది. జిఐ ట్యాగ్, క్యూఆర్ కోడ్ వంటి కొత్త పదజాలం వ్యాప్తి పెరిగింది. ఇది అభివృద్ధికి సంకేతమనే భావన కశ్మీరీల్లోనూ ఉంది. కశ్మీరీలంటే, అటు లోయ, ఇటు జమ్మూ మైదాన ప్రాంతాలతో కలిపి ఉన్న ప్రదేశాల్లోని అందరూ అని లెక్క! ఇవన్నీ ఒక ఎత్తయితే, అధికరణం 370 ఎత్తివేత తర్వాత తాము శక్తి కోల్పోయినట్టు, స్వేచ్ఛా స్వతంత్ర భావన కొరవడ్డట్టు అత్యధికులు కలత చెందుతున్నారు. ఈ విషయాల్లో వారి మనోభావాలు, అభివృద్ధిని ప్రశంసించడంలో వెనుకాడుతున్నట్టున్నాయి. అందుకే, కశ్మీరీల సెంటిమెంట్ ఎన్నికల్లో కీలక పాత్ర వహించి, ఎటు మొగ్గుతుందన్నది కోటి రూకల ప్రశ్న!

కమ్మిన పౌరకమ్మిన పౌరు

నిజానికి పౌరుల మౌలిక సమస్యలే అంతర్లీనంగా కశ్మీరీల ఓటు నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి. ఆహార సంబంధ నిత్యావసరాలు, విద్యుత్తు, నీరు వంటి పౌర సదుపాయాలు, రోడ్లు, బడులు, ఆస్పత్రులు, కాలేజీలు వంటి మౌలిక వసతులు కశ్మీరీల మదిలో ఉన్నాయి. ఉన్నత విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల విషయంలో యువత ఆందోళనతో ఉన్నారు. ద్రవ్యోల్బణం పెరిగి నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటడం ఇంటింటి బాధే! ఎన్నికల వేళ కొన్ని ఇతర ప్రాధాన్యతాంశాలు వీటిని కమ్మేస్తున్నాయి. 370 ఎత్తివేసిన తర్వాత రాజ్యాంగమ్మీద ప్రజలకు విశ్వాసం పెరిగిందా? తరిగిందా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఒకటొకటిగా చోటు చేసుకుంటున్న పలు పరిణామాలను కశ్మీరీలు గమనిస్తున్నారు. ఈ ఎన్నికలకు ప్రచారం ఊపందుకున్న క్రమంలోనే, పార్టీలు ఏ వాదనలతో వస్తాయోనని జనం నిరీక్షించారు. తమ సందేహాలు, భయాలు తొలగిపోయేలా%ొ% ఎవరేం చెప్తారన్నది వారు గమనించారు. ఓటేయడానికి మాత్రం, ఓటర్లు ఇది వరకెప్పుడూ లేనంత ఉత్సాహంగా ఉన్నారు. 'ఎన్నికల బహిష్కరణ' విధానం నుంచి, 370 పునరుద్ధరించే వరకు ఎన్నికల్లో పాల్గొనేది లేదన్న పట్టుదల నుంచి. క్రమంగా వైదొలగి, 58 శాతానికి పైబడి మొన్న (2024 ఎన్నికలు),

# ఆలయ పునర్నిర్మాణానికి పది లక్ష రూ. విరాళం అందజేత

**– గ్రామస్తులకు అందజేసిన ఎన్ఆర్ఐ రఘునాథరెడ్డి**

ఆత్మకూర్, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో అతి పురాతన కాల నుంచి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఎం రఘునాథ్ రెడ్డి 10 లక్షల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయానికి తమ వంతు సహాయం





సహకారాలు అందిస్తానని మునుముందు గ్రామములో మంచి కార్యక్రమాలకు అన్నిటికీ తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ ఎం. రఘునాథ్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యుగంధర్ రెడ్డి,ఆలయ పూజారి శ్రీధర్ జోషి,ఆలయ కమిటీ సభ్యులు మనోహర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,వినయ్ కుమార్ రెడ్డి, నరసింహ రెడ్డి,ప్రతాపరెడ్డి,ఆనంద్ గౌడ్, గడ్డం భీమన్న, కురుమూర్తి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక

**ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేద్దాం**
**ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు**

ఆత్మకూరు, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మరియు స్థానిక మున్సిపాలిటీలో మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ పోస్టింగ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రానున్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులు బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్ యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈర్లదిన్నె శ్రీను,మండల కాంగ్రెస్ నాయకులు



మణివర్ధన్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగా వంశి, ఆత్మకూర్ పట్టణ మైనార్టీ యూత్ అధ్యక్షుడు ఎండి.రఫిక్, కాంగ్రెస్ నాయకులు రవికాంత్, షంషీర్, గంగాధర్, రమేష్ యాదవ్, అంజి, రవికుమార్, బుచ్చన్న జహంగీర్, నవీన్, సాయిచరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరండి

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

హన్మకొండ, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): వడ్డేపల్లి ఇంట్లో ఆదివారం రోజున భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయండి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు అనగా 23 సోమవారం రోజున భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో కలిసి హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ ఆఫీసు ముందు ముందు ధర్నా కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగ కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరసన తెలుపనున్నట్లు తెలియజేశారు. భవన నిర్మాణ రంగ కార్మికుల డిమాండ్స్ న్యాయమైనవి అని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలి, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలి, బోర్డు నిధులు దుబారా కాకుండా ఖర్చు చేయాలి ఇతర శాఖలకు బోర్డు నిధులు మళ్ళించరాదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన 1 లక్ష మోటారు సైకిల్స్ ను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన కార్మిక భవనాల స్థలాలలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్మికులు ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, వివాహ కానుకలను రూపాయలు 1లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలో



ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్పు, గృహవసతి, కార్మిక అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వేలాది క్లైయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ. డి సి ఎల్ జూనియర్ అసిస్టెంట్. పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణ లపై రెండు శాతం సెస్ వసూలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు, టీబీ ఎన్ ఆర్కేఎస్ నాయకులు ఇంజాల మల్లేశం, నాయిని రవి, తేలు సారంగపాణి. పాలడుగుల శివకుమార్ సిరికొండ బిక్షపతి పానుగంటి కొండన్న, ప్రసాద్, చార్లెస్ బాబు, శ్యామ్ తదితరులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నాయి.

# చేపల మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**దుండగులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి**
**ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

బెజ్జంకి, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): బెజ్జంకి మండల కేంద్రంలో చేపల మృతికి కారకులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని రాష్ట్రముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెజ్జంకి మండల కేంద్రంలో అక్కరవేణి పోచయ్యకు చెందిన చేపల చెరువులపై విష ప్రయోగం వలన చేపలు చనిపోగా విషయం తెలిసిన జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ చేపల చెరువును చేపలు చనిపోయిన వాటిని తన సంఘం సభ్యులతో కలసి పరిశీలించి చేపల రైతు అక్కెరవేన పోచయ్య ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులపై తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ముదిరాజ్ సంపదలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ముదిరాజ్ లా స్వయంకృషితో చేపల చెరువులను నిర్మించుకొని సంపదను సృష్టించి ఆర్థికంగా ఎదిగే ప్రయత్నంలో ముదిరాజ్ లను ఆర్థికంగా మానసికంగా దెబ్బ తిస్తున్నరని అన్నారు. రాష్ట్రంలో అనేక గ్రామాల్లో నేటికీ ముదిరాజులను గ్రామ బహిష్కరణలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించ్చుకోవడం లేదని



అన్నారు. ముదిరాజులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చేపల సంపదపై చేసే దాడులపై ప్రభుత్వాలు ప్రత్యేక జీవోలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ హక్కుల సాధన సమితి యువత అధ్యక్షుడు పడిగే ప్రశాంత్ ముదిరాజ్ చిన్నకోడూరు మండల వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య. ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ రావుల రాజు ముదిరాజ్, ముదిరాజ్ హక్కుల సాధన సమిత జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పుప్పాల బాలేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ రావుల మొండయ్య ముదిరాజ్, తాటికొండ రాజేందర్ ముదిరాజ్, కొరివి తిరుపతి ముదిరాజ్, రావుల కనకయ్య ముదిరాజ్, రావుల మహేష్ ముదిరాజ్, రావుల ప్రశాంత్ ముదిరాజ్, జెట్టి అర్జున్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, జెట్టి రమేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శ



దేవరకద్ర, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ కాంటినెంట్ హాస్పిటల్ లో యాక్సిడెంట్ లో గాయపడి చికిత్స పొందుతున్న మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామానికి చెందిన వేణుగోపాల్ శెట్టి కుమారుడు నరసింహ శెట్టి ని ఆస్పత్రిలో పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.అనంతరం అదే ఆస్పత్రిలో యాక్సిడెంట్ లో గాయపడి చికిత్స పొందుతున్న చిన్న చింతకుంట మండల హెడ్ కానిస్టేబుల్ వీరకుమార్ కుమారుడిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడే మండలానికి ఎమ్మెల్యే రాక

**మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ**




దేవరకద్ర, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డు లో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మహాలక్ష్మి 500 రూపాయలకి కే సిలిండర్ పథకం కు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు. అనంతరం, అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తారని మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు మహిళ సంఘాలు గ్రామ ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు చల్లా ధర్మారెడ్డి పరామర్శ



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మహబూబభాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవ్లా నాయక్ శనివారం మృతిచెందారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామ శివారులోని బాలాజీ నగర్ తండాలో కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నిన్న ఇంటివద్దే తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు కేవ్లా నాయక్ గారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, దోనికెల మల్లయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

ములుగు జిల్లా, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎం.పి. ఓ.లు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

# తల్లిదండ్రులను ఆదుకోకపోతే స్థిరాస్తి జప్తు

## జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్
## సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలు చేయబడును



ములుగు జిల్లా, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): నవ మాసాలు మోసి చిన్నప్పటి నుండి వయసు వచ్చేవరకు అల్లారి ముద్దుగా పెంచి చివరికి వివాహం చేసిన అనంతరం తల్లిదండ్రులను పట్టించుకోకపోవుతున్న యువకులపై సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని అమలు చేయబడునని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుండా వారసత్వపు ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేస్తున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేస్తూ కేసులు నమోదు చేయబడునని, కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోకపోతున్న ఈ సమయంలో ఈ చట్టాలను అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. కొద్ది రోజుల క్రితం ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన మామిడి శెట్టి చిన్న మల్లయ్యకు ఇద్దరు కుమారులు ఉండగా మల్లయ్యకు సంబంధించిన వ్యవసాయ భూమిని కొడుకుల అక్రమంగా పట్టా చేయించుకుని తల్లిదండ్రులను పట్టించుకోకపోవడంతో చిన్న మల్లయ్య మండలంలోని రెవెన్యూ అధికారులను సంప్రదించారు. ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ విచారణ జరిపించగా అక్రమం చేసుకోవడం నిర్ధారణ కావడంతో టీఎస్, (పిఓటి)1977 యాక్ట్ ప్రకారం తిరిగి భూమిని మల్లయ్య చెందే విధంగా నిర్ణయం తీసుకోవడంతో పాటు 2007 సీనియర్ పౌరుల పోషణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల పోసిన భారం తీసుకోవాలని ఆయన కుమారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇదే క్రమంలో వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన గొడిశాల సమ్మక్క భర్త రాజయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందగా ఆమెకున్న ఇద్దరు కుమారులు పట్టించుకోకపోవడంతో దీనిపై సైతం విచారణ జరిపించి ఇద్దరు కుమారులు తల్లి పోషణ చూసుకోవాలని ఆదేశించడంతో పాటు ఖర్చులు నిమిత్తం ప్రతి నెల 2000 రూపాయలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగినది. జిల్లాలో అధికారులు తీసుకున్న చర్యలపట్ల వృద్ధులలో సంతోషం కనిపిస్తున్నది. వృద్ధులకు ఎవరైనా కొడుకులు పట్టించుకోని పక్షంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం లో సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పొలిటికల్ సైన్సు విభాగంలో మంచి పరిశోధనలు, పరిపాలన అధికారులు

## కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి




హన్మకొండ కేయు, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): వ ం ం చి పరిశోధనలు, పరిశోధకులు, పరిపాలన అధికారులను అందించింది పొలిటికల్ సైన్సు విభాగం అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగ సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం విభాగ అధిపతి డాక్టర్ సంకేనేని వెంకట్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు సమావేశం లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, పరిశోధనలు సమాజ హిత, సమాజ అవసర పరిశోధనలు చేయాలనీ, సిలబస్ లో నూతన అంశాలు జోడించాలి అన్నారు, ముఖ్యంగా వోటర్ పల్స్, పీపుల్ పల్స్, పీపుల్ బెవియర్, ఎంప్లాయబిలిటి పెంచే విధంగా సిలబస్ ఉండాలన్నారు, పరిశోధనలో నాణ్యత ఉండాలి అన్నారు, పూర్వ విద్యార్థులు విభాగ అబివ్రుద్ధిలో కృషి చేయాలనీ, విభాగం లో ఐ.సి.టి క్లాసు రూమ్ ను అబివృద్ధి చేసుకోవాలని అన్నారు, దూర విద్య సంచాలకులు ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ పరిశోధనలు పెరగాలి, డిపార్టుమెంటు ఎంతో మంది కి మార్గదర్శకం వహించింది అని, సామజిక రుగ్మతలను పారద్రోలటం లో ముందు ఉండాలి అన్నారు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆబ్జెక్టివ్ తో పని చేయాలనీ, సెమినార్ లు సమాజ హితంగా ఉండాలని, పరిశోదనలో నాణ్యత తగ్గింది వాపోయారు, ఆచార్య జి.వీరన్న మాట్లాడుతూ పే బ్యాక్ టూ సొసైటీ మన పూర్వ విద్యార్థులు కలిగి ఉండాలని, పూర్వ విద్యార్థులు సమావేశం నిర్వహించటం అబినందనియం అన్నారు, డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ మరిన్ని సమావేశాలు నిర్వహించి, నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర గ్రంధాలయ సంస్థల చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ యూనివర్సిటీ కి ఋణ పడి ఉంటాం అని, విభాగ గ్రంధాలయానికి కృషి చేస్తానని అన్నారు,పొలిటికల్ సైన్సు జీవితము ను నేర్పింది అన్నారు. ఎ.సి.పి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువు పై శ్రద్ధ పెట్టాలి అన్నారు, ఆచార్య విభాగ విశ్రాంత సీనియర్ ఆచార్యులు ఆచార్య రఘురాం రెడ్డిని శాలువా, జ్ఞాపిక తో సన్మానించారు. పూర్వ విద్యార్థులు డాక్టర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రీ రామ్, డాక్టర్ సారంగపాణి రాజకీయంగా ముందు ఉన్నారు అన్నారు. విభాగంలో సెమినార్ హాల్ కొరకు, జాతీయ స్థాయి సెమినార్ నిర్వహణకు సహకారం అందిస్తామని అన్నారు. 1986 నుంచి 2024 వరకు ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు, తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, కార్యక్రమంలో పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ కృష్ణయ్యతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. తమ అధ్యాపకులకు కృత్ఞతలు తెలిపారు.



# జిల్లాలో పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి అందజేత

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 22 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షాల వలన జిల్లాలో పంట నష్టం 14,247 గా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు వేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పంట నష్టానికి సంబంధించి వివిధ పంటల వారీగా జరిగిన నష్టాలకు సంబంధించిన నివేదికను ఇందు వెంట తెలుపనైనదని, జిల్లా వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో శాఖలోని సహాయ వ్యవసాయ సంచాలకులు మరిపెడ మరియు మహబూబాబాద్ వ్యవసాయాధికారులు మరియు సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు వివిధ గ్రామాలలో సందర్శించి పంట నష్టము అంచనాలు వాస్తవ పరిస్థితుల అనుగుణంగా తయారు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ నివేదిక పూర్తిస్థాయి లో జరిగిన క్షేత్రస్థాయి సందర్శన అనంతరం జిల్లాలో 14,247 ఎకరాలలో 16,547 రైతులు పంట నష్టం జరిగినట్లు తెలిపారు.

# ప్రజా సేవకు అనేక మార్గాలు ఉన్నాయి

## – ఎస్ఆర్ఆర్ సంస్థ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి: ప్రజాసేవ చేయడానికి రాజకీయమే మార్గం కాదని ఇంకా అనేక మార్గాలు ఉన్నాయని ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండూరు, కాట్రపల్లి గ్రామాల్లో నిర్వహించనున్న దుర్గామాత ఉత్సవాలకు 21 వేయి రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సౌజన్యకు ఆరు వేల రూపాయలు అందచేసి భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అతి పెద్ద పండుగ అయిన దసరాను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న దుర్గామాతలను భక్తిశ్రద్ధలతో పూజించి నవరాత్రులను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. వర్తమాన కాలంలో ఫౌండేషన్ కార్యకలాపాలు విస్తృతమైన వేళ సామాజిక మాధ్యమాల్లో గందరగోళ మెసేజ్ లు ప్రచారం కావడం బాధాకరం అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయని రాజకీయాల ద్వారా మరింత సేవ చేయగలుగుతానని భావించినప్పుడు తప్పకుండా రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. మండల ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుపి హెచ్ఐ వల్లాల సుధాకర్, పతంగి వేణు, కేశవరెడ్డి, కాట్రపల్లి విక్టరీ యూత్ అధ్యక్షుడు గిర్క సురేష్, బిక్షపతి, మధు అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు శిఖరం సీతారాం ఏచూరి

## – జీవితమే కాదు.. దేహాన్ని కూడా దేశానికి ఇచ్చిన గొప్ప నేత
## – ఏచూరి సంస్మరణ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్వెస్లీ




అచ్చంపేట :ప్రజాస్వామ్య విలువలకు సీతారామ్ ఏచూరి శిఖరమని, ఆయన మరణం భారత రాజకీయాలకు తీరని లోటు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. అచ్చంపేట పార్టీ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవనంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం, విద్యాహక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం లాంటి ఎన్నో ప్రజలకు ఉపయోగపడే పథకాలకు కార్యక్రమాలను రూపొందించడంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారన్నారు. ఎస్ఎఫ్ఐ నుంచి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి వరకు ప్రజల పక్షాన పోరాటంలో చేసిన గొప్ప వ్యక్తి అని వివరించారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రజా ప్రయోజనాల కోసం అలుపెరుగని కృషి చేసినందుకే దేశవ్యాప్తంగా ఆయనకు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. సంస్మరణ సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, నాయకులు ఆర్ శ్రీను, కందికొండ గీత, ఎస్ మల్లేష్, శంకర్ నాయక్, ఆంజనేయులు, నాగరాజు, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

# సైన్సేమానవాళి అభివృద్ధికి మూలాధారం




కంఠేశ్వర్ : నేటి బాలలే రేపటి పౌరులు వారి గురించి ఆలోచించటం అంటేనే దేశ భవిష్యత్తు గురించి పట్టించుకోవటం ఆస్ఫూర్తితో ఇందూరు బాలోత్సవం పేరిట చదువుల పండగని నవంబర్ 8 %డ% 9 తేదీలలో మోపాల్ లోని ప్రెసిడెన్సి స్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఇందూరు బాలోత్సవ కమిటీ చీఫ్ పాట్రన్ డాక్టర్ జైనీ నెహ్రూ తెలిపారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాదులోని రెడ్ క్రాస్ సొసైటీ మీటింగ్ హాల్లో జరిగిన రిసెప్షన్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైన్సే మానవాళి అభివృద్ధికి మూలమని దానిని చిన్నప్పటినుంచే బోధించడం జరగాలని ఆమె అన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన తెలంగాణ బాలోత్సవ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయ్య మాట్లాడుతూ. జీవితానికి చదువు చాలా ముఖ్యమే! కానీ పిల్లలు ఒత్తిడితో కష్టపడికాక ఇష్టపడి చదివే వాతావరణం కావాలి. వారి అభిరుచులను, శక్తులను, చైతన్యాన్ని, సృజనాత్మకతను ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలి. కుల,మత తారతమ్యాలకు అతీతంగా అంతా ఒకటనే భావన పెరగాలి. చిన్నారులలో ఇటువంటి విశాల భావాలు పెరగటానికి , సృజనాత్మకతను పెంపొందించడానికి, ఇందూరు బాలోత్సవం -పిల్లల జాతర తప్పక ఉపయోగపడుతుందనీ ఆయన అన్నారు. రిసెప్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్ర రామారావు మాట్లాడుతూ..ఈ కార్యక్రమ నిర్వహణ కు సంబంధించి వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెన్సీ స్కూల్ ప్రధాన ఆచార్యులు పవన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ కార్యక్రమాన్ని తమ స్కూల్లో నిర్వహించటం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. కోశాధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. ఇందూరు బాలోత్సవాన్ని విజయవంతం చేయడానికి విద్యారంగా ప్రముఖులు ప్రైవేటు ప్రభుత్వ స్కూలు బాధ్యులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్సా ఆంజనేయులు మాట్లాడుతూ తమ రెడ్ క్రాస్ సొసైటీ బాలోత్సవం విజయవంతానికి కృషి చేస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లోని విద్యార్థినీ విద్యార్థులను అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ యూనియన్ నాయకులు మదన్మోహన్ ఈవిల్ నారాయణ బన్సీలాల్ రాధాకృష్ణ మధుసూదన్ రావు వివిధ సబ్జెక్టుల ఎక్స్పర్టివ్ టీచర్లు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## – పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర: నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంట్లకుంట, పోచంపల్లి, ఉప్పెరగూడెం, పెద్దవంగర గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇటీవల కాలంలో వేరువేరు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఆపదలో వారికి అన్ని విధాల తోడుగా ఉంటామని చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, విజయ్ పాల్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, బానోత్ సీతారాం నాయక్, ఓరుగంటి సతీష్, బీసు హరికృష్ణ గౌడ్, బానోత్ వెంకన్న, రవీందర్ రెడ్డి, గద్దల ఉప్పలయ్య, మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, బెడద మంజూల, లింగమూర్తి, జాటోత్ వెంకన్న, ఆవుల మహేష్, సుంకరి అంజయ్య, అనపురం చంద్రమౌళి, చిలుక సంపత్, ధర్మారపు వెంకన్న, రాంపాక అనిల్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ఆదివాసీ యువజన సంఘాల సమావేశం



తాడ్వాయి : మండలంలోని మేడారంలో అభ్యుదయ యువజన సంఘం అధ్యక్షులు సిద్ద బోయిన భోజరావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి నికి మండలం లోని 25 గ్రామల అధ్యక్షులు, కార్యదర్శిలు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ఆదివాసీ విద్యార్థి సంఘ%శ% రాష్ట్రా నాయకులు కోర్నిబెల్లి గణేష్ హాజరై మాట్లాడారు. ఆదివాసీ యువత భారత రాజ్యాంగం, ఆదివాసీ హక్కులు చట్టల పై అవగహన కలిగి ఉండాలి అని మన గ్రామం లో సమస్యలు వస్తే పరిస్కారం కోసం ఉమ్మడి పోరాటం చేయాలని అన్నారు. ఈ సమావేశం లో విశిష్ట అతిధిగా సమ్మక్క సార్లమ్మా ఆదివాసీ మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి మాట్లాడుతు.. ఆదివాసీ విద్యార్థులు విద్య నిర్లక్ష్యం చేయకూడదని, ప్రభుత్వం విద్య అవకాశలు అన్ని రకాల సేవలు అందిస్తున్నారని, ప్రతి ఆదివాసి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య ద్వారానే మన జాతి అభివృద్ధి అవుతుంది అని తెలిపారు. తుడుందెబ్బ మండలం అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామలలో "మా గూడెం లో, మా రాజ్యం" కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయలు, ఆచారం కట్టుబాట్లు పాటించాలన్నారు. ఈ సమావేశం లో బయక్కపేట, కల్వపల్లి, ఉరట్టం , కన్నెపల్లి, పాడిగపూర్, ఎలబాక, గోనెపల్లి కామరాం, భూపతిపూర్ మొదలగు గ్రామల యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

గోవిందరావుపేట: సెప్టెంబర్ 28 న జరుగు జాతీయ లోక్ ఆదాలాత్ రాజీ మార్గమే రాజమార్గమని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కమలాకర్ అన్నారు. స్టేషన్లో కమలాకర్ మీడియాతో మాట్లాడారు.ములుగు జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28 వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో కక్షి దారులు తమ వీలును బట్టి తమ తమ కేసులను రాజీ కుదుర్చుకునేల లోక్ అదాలత్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్లో రాజీ పడదగు కేసులు,క్రిమినల్, సివిల్ కేసులు, వివాహ కుటుంబ తగాదా కేసులు, ఆక్సిడెంట్ కేసులు, డిజాస్టర్ మనేజ్మెంట్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ట్రాఫిక్ ఈ – చలన్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారం తో పరిష్కరించుకోవచ్చు

# అన్నవరం టూ హైదరాబాద్

**- హాష్ ఆయిల్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్**

**- 2.3 కిలోల హాష్ ఆయిల్, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**- మరోచోట చాక్లెట్స్‌గా గంజాయి సరఫరా**



హయత్‌నగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నవరం నుంచి హైదరాబాద్‌కు హాష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలోని నలుగురిని ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 2.3 కిలోల హాష్ ఆయిల్, 5 సెల్‌ఫోన్లతోపాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఎల్బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. సైదాబాద్ టెలికాం క్వార్టర్స్‌లో నివాసముంటున్న వి.రంజిత్‌కుమార్, మీర్‌పేట్ తిరుమళా ఎన్‌క్లేవ్‌కు చెందిన బి.సాయి నితిన్, బి.నరేంద్ర, ఎల్‌బీనగర్‌కు చెందిన బి.సాయి కృష్ణ ఒక ముఠాగా ఏర్పడ్డారు. ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు చేస్తున్న వీరు జల్సాలకు అలవాటు పడ్డారు. దాంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం వెళ్లి గంజాయి, హాష్ ఆయిల్, డ్రగ్స్ దందా నిర్వహించే సాయిని కలుసుకున్నారు. సాయి నుంచి హాష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి తిరిగి హైదరాబాద్‌కు వస్తున్న క్రమంలో కొద్ది రోజుల కిందట సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. 9 రోజుల అనంతరం బయటకు వచ్చిన తర్వాత తిరిగి హాష్ ఆయిల్ సరఫరా చేయాలని అన్నవరం వెళ్లారు. అక్కడ సాయి వద్ద 5గ్రాములకు రూ.2వేల చొప్పున 2700 గ్రాముల హాష్ ఆయిల్ కొనుగోలు చేశారు. గుట్టుచప్పుడు కాకుండా హైదరాబాద్ తీసుకొచ్చి మీర్‌పేట్‌లోని సాయి నితిన్ ఇంట్లో దాచిపెట్టారు. చిన్నచిన్న బాటిళ్లలో హాష్ ఆయిల్‌ను నింపి సరఫరా చేసేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు మీర్‌పేట్ పోలీసులతో కలిసి ఈనెల 21న ఉదయం నిందితులను అరెస్టు చేశారు. కిలో హాష్ ఆయిల్ తయారు చేయాలంటే 35 నుంచి 40 కేజీల గంజాయిని నిందితులు ఉపయోగిస్తారని సీపీ తెలిపారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సాయి కోసం గాలిస్తున్నామని, త్వరలోనే అదుపులోకి తీసుకుంటామన్నారు.

చాక్లెట్ మాటున గంజాయి సరఫరా

చాక్లెట్స్ రూపంలో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని ఆదిభట్ల పోలీసులు, మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలనూ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. బీహార్‌కు చెందిన సంతోష్ కుమార్ అలియాస్ సంతోష్ ప్రసాద్ హైదరాబాద్‌లో హెచ్‌ఎఫ్‌సీఎల్ కంపెనీ కేబుల్ వైర్ ఇన్‌స్టాలేషన్‌లో పని చేసేవాడు. అందులో పనిచేసే కూలీలకు గంజాయిని అలవాటు చేశాడు. బీహార్‌లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడ అధిక ధరకు చాక్లెట్స్ రూపంలో అమ్మేవాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అతనితోపాటు బీహార్‌కు చెందిన బీరేందర్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 3.8కేజీల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు సీపీ వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ రాజు తదితరులు ఉన్నారు.

# మూసీ బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం

**- డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయాలని నిర్ణయించాం : మంత్రి పొన్నం ప్రభాకర్**

**- చంచల్‌గూడ, వనస్థలిపురంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన**



సిటీ: మూసీ ఆధునీకరణలో భాగంగా చేపడుతున్న పనుల వల్ల నష్టం జరిగే కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని, ఈ విషయంలో ఎవరూ ఎలాంటి ఆందోళనా చెందొద్దని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ ఇమేజ్‌ను ప్రపంచ స్థాయికి తీసుకొని పోవడానికి మూసీ నది తీరాన్ని టూరిజం హబ్‌గా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. చంచల్‌గూడ, వనస్థలిపురంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శనివారం ఉదయం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మూసీనది అభివృద్ధిలో భాగంగా నిర్దేశించిన పనుల్లో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత మూసీ బాధితులకు పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు.సుమారు 90 ఇండ్లు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరానికి సాంస్కృతికంగా పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. బాధిత కుటుంబాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి కింద లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటా మన్నారు. నిరుపేదలు కూడా డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని అడుగుతున్నారని, వారికి కూడా న్యాయం చేస్తామని చెప్పారు. హైదరాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 3,500 మందికి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జంట జలాశయాలకు గోదావరి నీరు సరఫరా కోసం రూ.2005 కోట్ల నిధులు కేటాయించినట్టు తెలిపారు. తద్వారా మూసీ నదిలో మురుగు నీరు లేకుండా స్వచ్ఛంగా ఉంటుందని, టూరిజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. చంచల్‌గూడ ఎక్స్‌రోడ్‌లో 284 ఇండ్లు నిర్మించారని, అందులో 142 మందికి పంపిణీ చేయగా.. 142 ఇండ్లు ఖాళీగా ఉన్నట్టు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. మంత్రి వెంట రాష్ట్ర మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకటచారి, ప్రతిమాసింగ్, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న, హౌసింగ్ సిఈ అనిల్‌రాజ్, ఎస్‌ఈ, కార్పొరేటర్ షహీద్, హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులు, హయత్‌నగర్ డీసీ తిప్పర్తి యాదయ్య ఉన్నారు.

# గల్ఫ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



జన్నారం: మండలంలోని తపాలపూర్ గ్రామ గల్ఫ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆ గ్రామంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గల్ఫ్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి మాటేటి కొమురయ్య మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆశించదగ్గర అన్నారు. గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్రేషియా వారి పిల్లలకు గురుకుల పాఠశాలలో సీట్లు ఇవ్వడం అభినందనీయమన్నారు. కలుపు కార్మికులు ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు. అందుకు సహకరించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. అనంతరం తపాలపురం గ్రామ వెల్ఫేర్ సొసైటీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యవస్థాపకులుగా ఐత అశోక్, ప్రెసిడెంట్ సల్ల సురేందర్, వైస్ ప్రెసిడెంట్ దుంపల జీవన్ , వర్కింగ్ ప్రెసిడెంట్ అంబడిపెల్లి కిరణ్, అకౌంటెంట్ సల్ల ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా కటికనపల్లి గంగన్న, ఉప కార్యదర్శి రామటెంకి శంకర్ లను సలహాదారులు: అయితే రవి. నైనాల చంద్రశేఖర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాటేటి కొమురయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రౌడీషీట్స్ ఓపెన్ చేస్తాం

**- ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేయొద్దు**

**- తార్నాక ఆస్పత్రిలో డ్రైవర్‌ను పరామర్శించిన ఎమ్‌డీ సజ్జనార్**



హైదరాబాద్: విధినిర్వహణలో ఉన్న ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవని టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. నిందితులపై పోలీసుల సహకారంతో రౌడీషీట్స్ ఓపెన్ చేస్తామన్నారు. శుక్రవారం అఫ్జల్‌గంజ్ నుంచి ఘట్‌కేసర్‌కు వెళ్తున్న రూట్ నెంబర్ 231/1 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ గణేష్‌పై ఉస్మానియా యూనివర్సిటీ వై జంక్షన్ వద్ద ఆరుగురు దుండగులు అసభ్య పదజాలంతో దూషిస్తూ, విచక్షణారహితంగా దాడి చేసి, గాయపరిచారు. దీనితో డ్రైవర్ అపస్మారకస్థితిలోకి వెళ్లారు. ఆయన్ని వెంటనే తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో డ్రైవర్‌ది ఎలాంటి తప్పు లేకున్నా, బైక్‌లపై వచ్చిన వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా దాడికి పాల్పడ్డారని విచారణలో తేలింది. శనివారం ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ తార్నాక ఆస్పత్రిలో డ్రైవర్ గణేష్‌ను పరామర్శించారు. ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుండగులపై భారత న్యాయ సంహితలోని 109, 132, 352, 351(2), ఆర్/డబ్ల్యూ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారనీ, ఐదుగురు దుండగులను శనివారం అరెస్ట్ చేశారని సజ్జనార్ తెలిపారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీజీఎస్‌ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమన్నారు.

సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిస్తూ, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రైవర్‌ను పరామర్శించిన వారిలో జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, తార్నాక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి ఓఎస్డీ సైదిరెడ్డి, సికింద్రాబాద్ ఆర్ఎం ఖుష్రోషా ఖాన్ తదితరులు ఉన్నారు.

# బస్సులో ప్రయాణికుడికి గుండెపోటు

**- సీపీఆర్ చేసి ప్రాణం కాపాడిన మహిళా కండక్టర్**

**- ఆర్టీసీ సిబ్బందికి సన్మానం**



హైదరాబాద్: బస్సులో గుండెపోటు వచ్చిన ప్రయాణికుడికి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించిన సిబ్బందిని టీజీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ అభినందించారు. హైదరాబాద్ బస్‌భవన్‌లో శనివారం జీడిమెట్ల డిపోనకు చెందిన కండక్టర్ అంజలి, డ్రైవర్ సైదులును ఆయన ఘనంగా సన్మానించారు. జీడిమెట్ల డిపోనకు చెందిన 192/1 రూట్ నంబర్ బస్సు శుక్రవారం బాలానగర్ నుంచి బహదూర్‌పల్లి వైపునకు వెళుతుండగా, చింతల్ ఐడీపీఎల్ బస్టాప్ వద్దకు రాగానే మురళీకృష్ణ అనే ప్రయాణికుడికి గుండెపోటు వచ్చింది. ఈ విషయాన్ని కండక్టర్ అంజలి గుర్తించి, డ్రైవర్ సైదులును అప్రమత్తం చేసి బస్సును ఆపించారు. వెంటనే 108కు ఫోన్ చేశారు.

ఒక ప్రయాణికుడి సాయంతో మురళీకృష్ణకు సీపీఆర్ చేశారు. అనంతరం ఆయన్ని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. సమయానికి సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన కండక్టర్ అంజలి, డ్రైవర్ సైదులును సజ్జనార్ అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఉషాదేవి, జీడిమెట్ల డిపో మేనేజర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాల కోసం రైతుల ధర్నా

**- భారీ ప్రదర్శనగా ఎన్ఎస్పీ కార్యాలయానికి..**

**- ఎన్ఎస్పీ ఏఈకి వినతిపత్రం అందజేసిన రైతు సంఘం**



నేలకొండపల్లి: సాగర్ జలాలను తక్షణమే విడుదల చేసి, పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో రైతులు కదం తొక్కారు. సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి భారీ ప్రదర్శనగా బయలుదేరి ఎన్ఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి.రామిరెడ్డి మాట్లాడుతూ.. భారీ వర్షాలు, వరదలతో సాగర్ కెనాల్‌కు గండ్లు పడి 22 రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టడంలో స్థానిక మంత్రులు, అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. భారీ వర్షాలు, వరదలతో పంటలు కొట్టుకుపోయి, ఇసుక మేట వేసి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పుడు ఉన్న కొద్దిపాటి పంటలకు సాగు నీరందక భూమి నెర్రెలుబాసి నిలువునా పైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.30 వేల నుంచి 50 వేల వరకు పెట్టుబడులు పెట్టిన రైతన్నలకు భారీ వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేశాయన్నారు. రిజర్వాయర్ల నిండా నీళ్లు ఉన్నా ప్రభుత్వ అసమర్థత కారణంగా పంటలు ఎండిపోతున్నా యన్నారు. వరదలు వచ్చి 22 రోజులు కావస్తున్నా నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికే చాలామందికి రైతు రుణమాఫీ రాక, రైతు భరోసా అందక అవస్థలు పడుతున్న నేపథ్యంలో వరదలతో పంటలు దెబ్బతినడం.. మిగిలిన పంటలకు నీళ్లు అందక ఎండిపోవడం రైతన్నలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందన్నారు. నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం నెల రోజులు గడుస్తున్నా పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరదల్లో కొట్టుకుపోయిన పంటలకు ఎకరానికి రూ.25 వేలు, ఇసుక మేట వేసి కోతకు గురైన పంటలకు రూ.50 వేల పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్ఎస్పీ ఏఈకి వినతిపత్రం అందించారు. స్పందించిన ఏఈ మాట్లాడుతూ.. శనివారం నుంచి సాగర్ జలాల విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, సీపీఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, శీలం అప్పారావు, ఎడ్ల తిరుపతిరావు,సిరికొండ నాగేశ్వరరావు, ఎలమద్ది లెనిన్ పాల్గొన్నారు.

# పెబ్బేరు ఏటీఎంలో చోరీ

- గ్యాస్ కట్టర్లతో బాక్స్ తొలగించి..
- రూ.17 లక్షలా 92 వేల అపహరణ




పెబ్బేరు: ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్లో దొంగలు పడ్డారు. వనపర్తి జిల్లా పెబ్బేరు పురపాలక కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను దుండగులు గ్యాస్ కట్టర్లతో కోసి నగదు దోచుకెళ్లారు. సుమారు రూ.17లక్షలా 92వేలా 500 చోరీ జరిగింది. ఏటీఎం నిర్వాహకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో గురువారం నిర్వాహకులు రూ.14 లక్షలు లోడింగ్ చేశారు. అప్పటికే అందులో రూ.9 లక్షలా 19 వేలున్నాయి.

మొత్తం రూ.23 లక్షలా 19 వేలా 700 ఉండగా, వినియోగదారులు కొంత డ్రా చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంలోకి చొరబడి గ్యాస్ కట్టర్‌తో బాక్సును కోసి.. అందులో ఉన్న రూ.17 లక్షలా 92 వేలా 500 ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం జనం ఏటీఎం దగ్గరికి వచ్చి డబ్బులు లేకపోవడంతో వెనుదిరి గిపోయారు. నిర్వాహ కులు అక్కడికొచ్చి పరిశీలించి చోరీ జరిగినట్టు గుర్తించారు. ఈ విషయంపై ఏటీఎం సీనియర్ ఎగ్జిక్యూటివ్ నరసింహగౌడ్ ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు తనిఖీ చేశారు.

# సేంద్రీయ సాగుతో అధిక దిగుబడులు: ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట: సేంద్రీయ వ్యవసాయ సాగుతో అధికోత్పత్తులు సాధించేందుకు నియోజకవర్గ వ్యాప్త రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బరోసా ఇచ్చారు. మండలంలోని మళ్ళాయి గూడెం,పండువారిగూడెం, దిబ్బ గూడెం,రామన్నగూడెం గ్రామాలలో నాబార్డు,జీవ, వాసన్ ఎన్జీవో ల పర్యవేక్షణ లో సాగు చేస్తున్న ప్రకృతి సేద్యం ద్వారా ఔత్సాహిక రైతులు సాగు చేస్తున్న పలురకాల పంటలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం భవిష్యత్తులో రసాయన ఎరువులు,ఔషధాలు లేకుండా ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన వసతుల తోడ్పాటు సహకారం అందిస్తానని అన్నారు. కెమికల్స్ లేని ప్రకృతి వ్యవసాయం గురించి నిర్వహించిన అవగాహన సదస్సులో కెమికల్స్ ఉపయోగించకుండా ప్రకృతి ఆధారంగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించటానికి 14 రకాల జీవ రసాయనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను నాబార్డ్, వాసన్ ప్రతినిధులు రైతులకు వివరించారు. అలాగే అక్కడ నెలకొల్పే జీవ వనరుల కేంద్రం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం సుజిత్ కుమార్,ఏవో శివ కృష్ణ,ఏఈవో షకీరా భాషా,సాయి,సెక్రటరీ శ్రీకాంత్,వాసన్ ప్రతినిధి సతీష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవ రావు,తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్,స్థానిక కాంగ్రెస్ నాయకులు,రైతులు, కొర్రి మల్లయ్య, దారా ప్రసాద్, పి.వెంకటేశ్వరరావు,పి.శ్రీనివాసరావు,చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ

**– పవర్లూమ్ పరిశ్రమకు పీడ రోజులు**

**– సిరిసిల్లలో పనులు లేక వలసలకు సిద్ధమైన నేతన్నలు**



సిరిసిల్ల: దశాబ్దాల కిందటి పీడ రోజులు సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను మళ్లీ చుట్టుముట్టనున్నాయన్న ఆందోళన సిరిసిల్ల నేతన్నల్లో కనబడుతుంది.. బట్టను నేసి బతుకు సాగించే నేతన్నలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఒకనాడు రాష్ట్రంలోనే నేత పరిశ్రమకు కేంద్రంగా విలసిల్లిన సిరిసిల్ల.. చీరలు, టవళ్ళు, లుంగీలు,లాంటి ఎన్నోరకాలైనటువంటి వస్త్రాలను నేస్తూ ఇక్కడి వస్త్ర పరిశ్రమ చుట్టుపక్కల రాష్ట్రాలకు సైతం తమ ఉత్పత్తులను ఎగుమతులు చేస్తూ, వేలాది మందికి ఉపాధి కల్పించేది. సుమారు 30 వేలకు పైగా పవర్ లూమ్ లతో రాష్ట్రంలోనే అతిపెద్ద వస్త్ర ఉత్పత్తి కేంద్రంగా సిరిసిల్ల కొనసాగింది. కాలక్రమేన సొంతంగా మార్కెట్ ను చేసుకొనే ఉత్పత్తులను వదిలివేసి, జాబ్ వర్క్ పై పాలిస్టర్ ముతక రకం తెల్ల బట్టను ఉత్పత్తి చేయడం ప్రారంభించడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కీర్తి మసకబారడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో 15 సంవత్సరాల క్రితం పవర్లూమ్ పరిశ్రమకు ఆర్డర్లు లేక తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. ఆనాడు వందల మంది నేత కార్మికులు ఉపాధి కరువై, బొంబాయి, భివండి వలస బాటల బాట పట్టడం దేశంలోనే చర్చనీయాంశమైంది. తరువాత స్థానిక ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించే బట్ట సిరిసిల్ల నేతన్న కు ఆర్డర్ ఇచ్చారు..తరువాత బతుకమ్మ చీరలు..స్కూల్ యూనిఫామ్స్ ఆర్డర్ ఇచ్చారు. కాస్తా పని పెరిగింది.. గత ఏడు సంవత్సరాలుగా కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడడంతో ప్రైవేట్ ఆర్డర్లు రావడం పూర్తిగా ఆగిపోయింది. ఈ నేపథ్యంలో చేయడానికి పని లేక, నేతన్నల బతుకులు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయి. అదే విధంగా.. కొత్త ఆర్డర్స్ రావడం లేదు.. ఈ క్రమం లో పని లేక నేతన్నలు ఇబ్బంది పడుతున్నారు

**స్తంభించిన వస్త్ర పరిశ్రమ..**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు బతుకమ్మ చీరలకు సంబంధించి గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సుమారు 270 కోట్ల వరకు ఆగిపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్తంభించిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం 150 కోట్ల మేర బకాయిలు చెల్లించినప్పటికీ వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుంచి బయటపడలేదు. ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడంతో కొత్తగా ప్రైవేటు వ్యక్తుల ఆర్డర్లకు పనిచేద్దామన్నా, పెట్టుబడి లేక యజమానులు వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేశారు. దీంతో మూడు అంచెల వ్యవస్థ ఉన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో దిగువన ఉన్న ఆసాములు, కార్మికులు ఉపాధి లేక వీధిన పడుతున్నారు. సిరిసిల్లలోని పవర్లూమ్ లు మూగపోవడంతో రెక్కాడితే గాని డొక్కాడని నేతన్నల కుటుంబాలు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.

**వేధిస్తున్న కరెంటు సబ్సిడీ%**

%మూలిగే నక్క పై తాటి పండులా మారిన కరెంటు సబ్సిడీ నిలిపివేశారు. వస్త్ర పరిశ్రమకు ఆర్డర్ల కొరత ఒకవైపు వేధిస్తుండగానే కరెంటు సబ్సిడీపై ప్రభుత్వ అధికారులు తీసుకున్న నిర్ణయం పరిశ్రమ కు మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెట్టాయి.అరకొరగా నడుస్తున్న పవర్లూమ్ పరిశ్రమ వ్యాపారానికి కరెంటు సబ్సిడీ నిలిపివేత పెను శాపంగా మారింది. పది హెచ్పీలకు మించి విద్యుత్ వినియోగంపై సబ్సిడీని ఎత్తివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వస్త్ర పరిశ్రమలో 10 హెచ్పి ల వరకు విద్యుత్ వినియోగంపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలన్న జీవో పాతదే అయినప్పటికీ గత ప్రభుత్వంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో అందరికీ విద్యుత్ సబ్సిడీ కొనసాగింది.

10 హెచ్పి ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న పవర్లూమ్ పరిశ్రమలకు కూడా సబ్సిడీని నిలిపివేశారు. దీంతో యూనిట్కు నాలుగు రూపాయల నుండి 8 రూపాయలకు విద్యుత్ చార్జీలు పెరిగిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో వస్త్ర వ్యాపారం గిట్టుబాటు కాక పవర్లూమ్ పరిశ్రమను నడపడం లేదు. మరోవైపు అప్పులకు వడ్డీలు కట్టలేక చిన్నాచితక ఆసాములు తమ పవర్లూమ్ మగ్గాలను స్క్రాప్ కింద అమ్ముకుంటున్నారు.గతం లో 30,000గా ఉన్న పవర్లూమ్ మగ్గాలు నేడు 20,000 కంటే దిగువకు తగ్గిపోవడం పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. మగ్గాలు కూడా గత ఆరు, ఏడు నెలలుగా పని లేక మూతపడడంతో నేతన్నల బతుకులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి.ప్రభుత్వం కొంత మేరకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కు సంబంధించిన ఆర్డర్ ఇచ్చినప్పటికీ, అందులో సింహభాగం టెక్స్టైల్ పార్కులోని పరిశ్రమలకే అందింది. పాతతరం పవర్లూమ్ లపై ఉత్పత్తి అయ్యే బట్టకు ప్రభుత్వ ఆర్డర్లు లేవు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకుంటే తిరిగి సిరిసిల్లకు పూర్వ వైభవం వస్తుందని ఆశతో నేత కార్మికులు ఎదురు చూస్తున్నారు.

# ప్రభుత్వాలు మారినా.. మారని తీరు

**– కాగితాలకే పరిమితమవుతున్న నిధుల విడుదల**

**– పనులు చేసి అప్పుల పాలవుతున్న కింది స్థాయి నాయకులు**

**– అభివృద్ధి పనులు చేయడానికి భయపడుతున్న కాంట్రాక్టర్లు**



భైంసా: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తీరు మారి అభివృద్ధి పనులు జరుగతాయనుకుంటే 9 నెలల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉంది పరిస్థితి. ఒకప్పుడు ప్రజా ప్రతినిధులు, నిధులు విడుదల అయ్యాయని తెలిపితే గ్రామాల్లో చక చక పనులు సాగేవి. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా మారింది. ప్రభుత్వం కోట్ల నిధులకు ప్రొసీడింగ్ లు ఇస్తున్న, ప్రస్తుతం ప్రభుత్వ తీరును చుస్తే అవ్వని ఉత్తుత్తివే అనిపిస్తుంది. గతంలో గ్రామాల్లో సర్పంచ్ లు అభివృద్ధి పనులు చేస్తే వారికి బిల్లులు రాక అప్పుల పాలయ్యారు. సర్పంచ్ ల పదవి కాలం ముగిశాక ఇప్పటి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కనీస నిధులు ఇవ్వక పోవడంతో ప్రభుత్వ ఉద్యోగులైనా గ్రామ పంచాయతి కార్యదర్శులు అప్పులు తెచ్చి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పరిస్థితి వచ్చిదంటే పాలన ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందొ అర్థమవుతుంది. గత మార్చి నెలలో ఉపాధి హామీ పథకం కింద ప్రతి మండలానికి కోటి నుంచి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. కొత్త ప్రభుత్వం రాగానే ఉత్సహం తో ఉన్న కార్యకర్తలు అధికార పార్టీ వాళ్ళు, ఇక్కడ ఎమ్మెల్యే ప్రతి పక్షం ఉండడం తో బిజెపి వాళ్ళు పోటా పోటీగా సి. సి. రోడ్లు వేసేసారు. అప్పులు తెచ్చి పనులు చేస్తే ఏడు నెలలు గడిచిన పని చేసిన వారికి ఇప్పటికి బిల్లులు రాలేదు. దీంతో ప్రస్తుతం పనులు చేస్తే నిండుగా మునగాల్సి వస్తుందని గ్రామీణ నాయకులు భయపడుతున్నారు. ఇక జిల్లా ఇంచార్జి మంత్రి స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ పేరిట నిధులు ఇవ్వడం తో నియోజకవర్గం లో తాము నిధులు తెస్తున్నామని పత్రిక లకు ప్రకటన ఇస్తున్నప్పటికి ప్రభుత్వ తీరును చూసి ఎవ్వరు నమ్మలేక పోతున్నారు.. చేసిన పనులకు బిల్లులు ఇవ్వక పోవడం తో కొత్త పనులు చేయడానికి ముందుకు రావాలంటేనే భయపడుతున్నారు.. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి సర్కార్ తీరును అవలంభిస్తుండడం తో అభివృద్ధి ముందుకు సాగడం లేదు.

# మహిళలు మార్పునకు ప్రధాన పాత్రధారులు కావాలి

**– రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**– మహిళలు ప్రశ్నించాలి :సుధామూర్తి**

**– ఓయూలో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్**



మహిళలు మార్పునకు ప్రధాన పాత్రధారులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శనివారం హైదరాబాద్ ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో "ఆల్ ఇండియా ఉమెన్ అకాడెమిషన్స్ కాన్ఫరెన్స్" "ఎన్విజనింగ్ న్యూ భారత్" అనే థీమ్‌తో, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంఘ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలకు మద్దతు ఇవ్వడానికి ఫెమినిస్ట్ దృక్పథాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం లేదని, ఇది భారతీయ సాంస్కృతిక విలువలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు. కొత్తదనాన్ని వెతకడం కంటే సంప్రదాయ ఆలోచనలను పునర్నిర్మించడం, పునరుద్ధరించడం అవసరమని తెలిపారు.ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి మాట్లాడుతూ.. మహిళలు సమాజానికి విలువల ను అందించడంలో కీలక పాత్ర పోషించారనే విషయాన్ని గుర్తు చేశారు. మహిళలు ప్రశ్నించాలని, వారికి మార్గనిర్దేశం చేయడం తప్ప, నియంత్రించకూడదని తెలిపారు. సవాళ్లను ఎదుర్కొనడం, కఠిన పరిస్థితులను అధిగమించడం, విద్యార్థులకు విలువలు నేర్పించడం ముఖ్యమని చెప్పారు. ఇతరులతో కాకుండా మనతో మనం పోటీపడటమే మక్కువగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు మార్పును తీసుకురావడానికి తమ శక్తిని ఉపయోగించాలని సూచించారు. ఏబీఆర్ఎస్ఎం నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళా విద్యావేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు పరస్పరం ఆలోచనలు పంచుకోవడం, ఒకరిని ఒకరు ప్రోత్సహించుకోవడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐసీఎస్ఎస్ఆర్, ఎస్‌టీసీ డైరెక్టర్ డా.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సదస్సు మహిళా ఉపాధ్యా యులను శక్తివంతం చేయడంలో కీలకంగా ఉందని ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా మహిళా ఉపాధ్యా యుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సహకారం, మద్దతు, వృత్తిపరమైన అభివృద్ధి కోసం ఈ ప్రయత్నం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. జేఎన్‌యూ వీసీ ప్రొ.శాంతిశ్రీ పండిట్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో మహిళా నాయకత్వం కీలకమని, పురుషుల కంటే సమావేశ మందిరంలో ఎక్కువ మంది మహిళలు ఉండటం అందుకు సంకేతమని అన్నారు. మహిళలు మరింతగా నాయకత్వ భూమికలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్‌పర్సన్ విజయభారతి.. మహిళలను రక్షించడంలో, శక్తివంతం చేయడంలో కమిషన్ పాత్రను చర్చించారు. సవాళ్లను అధిగమించడంతో పాటు, హక్కులు కోల్పోయిన వ్యక్తులందరికీ న్యాయం అందించడంలో కమిషన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అదనంగా, వివిధ శాఖలు, రంగాల్లో సహకారం పెంపొందించడానికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ మహిళల కోసం అనేక శిక్షణా కార్యక్రమాలు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వ హించినట్టు తెలిపారు. మహిళా సాధికారత అవసరాన్ని ప్రస్తావించి, పురుషుల దృక్పథంలో మార్పు అవసరమని ఐఏఎస్ అధికారి దేవసేన సూచించారు. మహిళల దుస్తులపై వ్యాఖ్యలు చేయడం ఆపి, ఇంటిలో, పని ప్రదేశంలో వారికి మరింత స్వేచ్ఛను ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కిషన్, ప్రొఫెసర్ కవితా దేవి తదితరులు పాల్గొన్నారు.

# నాటు బాంబుల తయారీ ముఠా అరెస్ట్

**– మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ వెంకటేశ్వర్లు**



కొనరావుపేట : గత రెండు రోజాల కిందట కోనరావుపేట మండలం ధర్మారం గ్రామములో ఒక బర్రె నాటు బాంబుని ప్రమాదవశాత్తు కొరకగా.. ఆ బాంబు పేలి దాని కింది దవడ పగిలిపోయి చనిపోయింది. ఈ విషయములో ఆ చనిపోయిన బర్రె ఓనర్ అయిన ముడికే మల్లేశం ఫిర్యాదు చేశారు. %దీచీా% మరియు ఎక్స్ప్లోజివ్ చట్టాల ప్రకారంగా ఏఎస్ఐ రఘుపతి రెడ్డి కేసు నమోదు చేసి ధర్మారం గ్రామములో గతములో నాటు బాంబులు తయారు చేసి పట్టుబడిన పిట్టల రాజలింగం పై నిఘా పెట్టారు. ఈరోజు ఉదయం అతడు నాటు బాంబులు అమ్ముతున్నాడని పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఏఎస్ఐ రఘుపతి రెడ్డి సిబ్బందితో యుక్తముగా పిట్టల రాజలింగం ఇంటికి వెళ్ళి అతడు పడిగే లస్మయ్యకి నాటు బాంబులు అమ్ముతుండగా పట్టుకున్నారు. వీరి ముగ్గురు వ్యక్తుల నేరము ఒప్పుకున్నారు. స్వాధీన పంచనామా నిర్వహించగ పిట్టల రాజలింగం తాను నాటు బాంబులు తయారు చేసి పడిగే లస్మయ్య, తుమ్మల కనకరాజు మరియు మొగిలి అంజయ్య %తీ/శీ% సర్దా పూర్ గ్రామం అనువారికి అమ్మారు. వారు ఆ నాటు బాంబులకు గొర్రె ప్రేగులు చుట్టి అడవి జంతువులకు ఎరగా వేయగా అట్టి నాటు బాంబుని అడవి జంతువులు వచ్చి కొరకడంతో అది ఒక్కసారిగా ప్రేలాయి. దీంతో అడవి జంతువుల తల పగిలి అక్కడికక్కడే చనిపోయాయి. ఆ చనిపోయిన అడవి జంతువుని కోసి మాంసం అవసరం ఉన్న వారికి అమ్ముకుని డబ్బులు సంపాదిస్తుంటామని తెలిపారు.

రాజలింగం వద్ద నుండి 1) 7 నాటు బాంబులను, 2) గన్ పౌడర్ తయారు చేయుటకు ఉపయోగించే రెండు పౌడర్ లు, 3) 2000 రూపాయలు, పడిగే లస్మయ్య వద్ద 10 నాటు బాంబులు, తుమ్మల కనకరాజు వద్ద 10 నాటు బాంబులు, స్వాదీనం చేసుకున్నారు. అధె విధంగా ఈరోజు ఉదయం సిరిసిల్లా పోలీసు వారు కూడా నమ్మదగిన సమాచారం మేరకు సర్దా పూర్ గ్రామంలోని మొగిలి అంజయ్య ఇంటి లో రైడ్ చేసి 40 నాటు బాంబులను స్వాదీనం చేసుకొని అతడిని విచారించగా అతడు అడవి జంతువులని వేటాడడానికి ధర్మారం గ్రామంలో నాటు బాంబుకి పిండి పెట్టి ఎరగా వెయ్యగా, దాన్ని బర్రె కొరకగా ఆ బాంబు పేలి దాని కింది దవడ పగిలి చనిపోయిందని నేరము అంగీకరించగా అతడి వద్ద నుండి 40 నాటు బాంబులని స్వాదీనం చేసుకొని అతడిపై పలు చట్టాల ప్రకారంగా కేసు నమోదు చేయనయినది. పిట్టల రాజలింగం, పడిగే లస్మయ్య మరియు తుమ్మల కనకరాజు అనువారిపైబి బి.ఎన్.ఎస్ చట్టము, ఎక్స్ ప్లోజివ్స్ చట్టం మరియు వన్య ప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారంగా కోనరావుపేట. స్టేషన్లో లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనయినది.మరియు ఈ వేటగాళ్ళు ప్రజలకు వేరే మాంసం అమ్ముతు అది అడవి జంతువుల మాంసముగా నమ్మించి ప్రజలను మోసం చేస్తున్నారు, ఉదాహరణకు సీమ పంది మాంసం అమ్ముతు దానినే అడవి పంది మాంసం అని చెప్తుంటారు. చాకచక్యంగా వ్యవహరించి ముఠాను పట్టుకోవడంలో శ్రమించిన రుద్రంగి ఎస్ఐ అశోక్, కిరణ్ కుమార్ సిబ్బంది. ఏ. ఎస్ ఐ రఘుపతి రెడ్డి , పోలీస్ కానిస్టేబుళ్లు విశాల్ రాజు, రవి,సతీష్,అభిషేక్ ఓదెలు లను చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

# రాహుల్ తల తీసుకురావాలనడం గర్హనీయం


**– దానిపై బీజేపీ సమాధానం చెప్పాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**




హైదరాబాద్: దేశంలో మత పరిస్థితులపై వ్యాఖ్యలు చేసినందుకు ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ తల తీసుకురావాలని బీజేపీ నాయకులు పిలుపునివ్వడం గర్హనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తలలు తీసుకువచ్చే సంస్కృతి ఎవరిదో ఆపార్టీ చెప్పాలనీ, హిందూ మతం పేరుతో అరాచకాలు సష్టిస్తున్న బీజేపీనే హిందూ తాలీబన్ అని విమర్శించారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఎన్ బాలమల్లేష్, కలవేణ శంకర్, ఎమ్ బాలనర్సింహాతో కలిసి మాట్లాడారు. చౌకబారు రాజకీయాలు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న వారు చాలా తప్పు చేస్తున్నట్టేననీ, అలాంటి వ్యాఖ్యల వల్ల దేశం నిరంతరం అగ్నిగుండంలా ఉండేలా చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడు, గూడు, ఉపాధి తదితర సమస్యల గురించి మాట్లాడకుండా దృష్టి మరల్చేందుకే ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ తప్పు చేస్తే, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనీ, అలా కాకుండా రాహుల్‌ను టెర్రరిస్టు అని సాక్షాత్తు బీజేపీ మంత్రే ముద్ర వేస్తున్నారన్నారు. హిందూ మతం పేరుతో ఏమైనా మాట్లాడటాన్ని హక్కుగా భావించడం అభ్యంతరకరమన్నారు. హైడ్రా అంటే పేదల్లో అభద్రతాభావం రాకూడదనీ, ఆక్రమణదారులకు మాత్రం భయం ఉండాలని అభిప్రాయపడ్డారు.

హైడ్రా ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీకి 'సూరవరం ప్రతాపరెడ్డి' పేరును, కోఠిలోని మహిళా యూనివర్సిటీకి 'వీరనారి చాకలి ఐలమ్మ' పేరును, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి 'కొండా లక్ష్మణ్ బాపూజీ' పేరును పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై మగ్ధూం మోహియుద్దీన్ విగ్రహం ఉన్న చోటే, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి విగ్రహాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులు షోయబుల్లాఖాన్, షేక్ బందగీ, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి వీరులను కూడా సముచితంగా గౌరవించాలని చెప్పారు.

# 23న ఛలో సంక్షేమ భవన్: కేవీపీఎస్ బిట్ర సుబ్బారావు




అంబర్‌పేట: హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 23న హైదరాబాద్ సంక్షేమ భవన్ ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, ధర్నాను విజయవంతం చేయాలని కేవీపీఎస్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి బిట్ర. సుబ్బారావు అన్నారు. ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి సుబ్బారావు మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీన హైదరాబాదులోని సంక్షేమ భవన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2017 వ సంవత్సరంలో పెంచిన మెస్ చార్జీల ధరలతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేడు మార్కెట్లో ఉన్న నిత్యావసరాల ధరలు అధికంగా ఉండడం వలన విద్యార్థులకు మెనూ ప్రకారం మెనూ అందడం లేదని అన్నారు. కేవలం ప్రభుత్వం మెనూ చార్ట్ చూపి విద్యార్థుల యొక్క కడుపులను మాడుస్తుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షల 30 వేల మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్లో చదువుతున్నారని, హాస్టళ్లకు మౌలిక వసతులు శాశ్వత భవనాలు లేకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వం హాస్టల్లో మరమ్మత్తుల కోసం కొంతమేర నిధులను విడుదల చేస్తామని చెప్పి ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. సంక్షేమ హాస్టల్లో అపరిశుభ్రత రాజ్యం ఏలుతుందని, విషపురుగులు హాస్టల్ లోకి ప్రవేశించి విద్యార్థులకు హాని తలపెడుతున్నాయని, వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెరిగిన ధరల ప్రకారం రూ.2500 రూపాయలు మెస్ ఛార్జీలు పెంచాలని, హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని అన్నారు. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాలు కొనసాగుతున్నయని, వీటికి శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నగర నాయకులు జి రాములు, కమిటీ సభ్యులు ఇందిరా, రేణుక,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం

**తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్**

**తుడుందెబ్బ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం**

తాడ్వాయి : అసిఫాబాద్ జిల్లా జైలు మండలంలో ఆదివాసి మహిళపై జరిగిన అత్యాచార యత్నం, హత్యాయత్నం పై న్యాయం జరిగే వరకూ దశలవారీగా ఉద్యమిస్తామని తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ మండలంలో వెంకటేష్ అన్నారు.

మండలం లో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బందు విజయవంతం చేశారు. మండల కేంద్రంలో కిరాణం షాపులు, విద్యాసంస్థలు అన్ని రకాల వ్యాపార వాణిజ్య సంస్థలు పూర్తిగా సంఘీభావం ప్రకటించి, బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ.. ఆదివాసి మహిళపై అత్యాచార ఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. నిందితునిపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేంతవరకు, నిందినికి శిక్ష పడే వరకు పోరాడుతామన్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎస్సై కి అందజేశారు.

# అడ్డదారికి అడ్డుకట్ట వెయ్యరూ.?

**- రాష్ట్ర ప్రభుత్వానికి గండి పడుతున్నా.. ఆదాయాన్ని కాపాడరు**
**- పెద్ద తడగూర్ రోడ్డు గుండా అక్రమ రవాణా గా భారీ వాహనాలు రాకపోకలు..**
**- రాష్ట్ర సరిహద్దులో తెలంగాణ చెక్పోస్ట్ వద్ద లారీకి 400 చొప్పున వసూళ్ల దందా..**
**- మహారాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులో వే బ్రిడ్జ్ తూకంతో వాహనదారుల్లో భయం..**
**- అడ్డుదారుల గుండా ప్రయాణం..**




మద్నూర్: అసలే అప్పుల బాధతో రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతుంది. ఇలాంటి తరుణంలో అడ్డదారికి అడ్డుకట్ట వెయ్యరు. రాష్ట్ర ప్రభుత్వానికి గండి పడుతున్న ఆదాయాన్ని కాపాడరు. మద్నూర్ మండల కేంద్రం మీదుగా పెద్ద తడగూర్ రోడ్డు గుండా అక్రమ రవాణా రాత్రింబవళ్లు తేడా లేకుండా వందల సంఖ్యలో లారీలు తరలి వెళ్తున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో అంతర్రాష్ట్ర ఆర్టీవో చెక్పోస్ట్ ఏర్పాటు చేసింది. ఈ చెక్పోస్ట్ వద్ద ఒక్కొక్క లారీ నుండి రూ.400 రూపాయల చొప్పున అక్రమ వసూళ్లు చేస్తున్నారని వాహన చోదకుల్లో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఒకపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అంతరాష్ట్ర చెక్పోస్ట్ వద్ద ప్రతి వాహనానికి రూ.400 అక్రమంగా అధికారులకు కట్టే దానికంటే అడ్డదారే ముఖ్యం అంటూ అడ్డ దారి గుండా వాహనదారులు తరలించడానికి ఒక కారణం కాగా.. మరొకటి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని మహారాష్ట్ర ప్రభుత్వ బార్డర్లో అక్కడి ప్రభుత్వం ఆర్టీవో చెక్పోస్ట్ ఏర్పాటు చేసి అక్కడ ఓవర్ లోడ్ లారీలకు వే బ్రిడ్జ్ తూకాలపైనే తూకం చేసి పరిమితి కంటే అధికంగా ఉండే ఓవర్ లోడు వాహనాలకు భారీ మొత్తంలో రుసుము వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

ఈ రెండు రాష్ట్రాల చెక్పోస్టుల్లో ఇలాంటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మహారాష్ట్ర బార్డర్ లో గల వే బ్రిడ్జి తూకం తప్పించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని ఆర్టీవో శాఖకు రూ.400 రూపాయలు చెల్లించే వాటికి తప్పించుకుంటూ మహారాష్ట్రలోని దెగ్లూరు పట్టణం అడ్డదారి గుండా మహారాష్ట్రలోని నగరాల గ్రామం మీదుగా తెలంగాణ ప్రాంతంలోని మద్నూర్ మండలం పెద్దతడుగురు రోడ్డు గుండా మద్నూర్ మండలం కేంద్రం మీదుగా రాత్రింబవళ్లు అక్రమ రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. ఇలాంటి రవాణా పట్ల పలుమార్లు నవ తెలంగాణ శీర్షికల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం లక్షల్లో గండి పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పకడిబందీగా అక్రమ రవాణా జరిపే అడ్డుదారికి అడ్డుకట్ట వేస్తే ప్రతిరోజు లక్షల ఆదాయం రావచ్చని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అడ్డుదారికి అడ్డుకట్ట వేసి రాష్ట్ర ఆదాయానికి గండి పడకుండా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి శీర్షికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చెక్పోస్టు అడ్డుదారికి ఏర్పాటు చేస్తుందా లేదా అనేది వేచి చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

**- ఎస్జీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- వీర్నపల్లిలో పలు ప్రభుత్వ విద్యాలయాల ఆకస్మిక తనిఖీ**




వీర్నపల్లి : విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వీర్నపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, సామాగ్రి, స్కూల్ ఆవరణ పరిశీలించారు. అలాగే మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో భోజనం గది, కిచెన్, ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఈ రోజు మెనూలో ఏ ఆహార పదార్థాలు పెట్టారో అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ బిల్డింగ్ పైకి ఎక్కి చూశారు. పాఠశాల గుమ్మం కు మెము వస్తున్నామని లాక్ వేశారా ? రోజు వేస్తారా అన్నారు. బిల్డింగ్ పైకి ఎక్కి ద్వారానికి తాళం వేయాలని, అవసరం ఉన్న చోట గ్రిల్స్ పెట్టించాలని , విద్యాలయం ఆవరణ, వీధిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీర్నపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించి , వారితో సరదా గా కాసేపు వాలి బాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని , వారు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆటలు దేహదారుద్యానికి , మనోవికాసానికి దోహదం చేస్తాయని వివరించారు. విరి వెంట డీఈవో రమేష్ కుమార్, జిసిడిఓ పద్మజ , తహసిల్దార్ ఉమ రాణి, ఎంపీడీఓ రఘురాం, ఉప తహశీల్దార్ మారుతి రెడ్డి, ఎ పి ఓ శ్రీహరి, అర్ ఐ ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ హెచ్ ఎం శ్రీనివాస్, ప్రిన్స్ పాల్ అశోక్, సెస్ డైరెక్టర్ మల్లేశం ,పాఠశాల అభివృద్ధి కమిటి చైర్మన్ అరుణ్ కుమార్, మాజి ఉప సర్పంచ్ రవి, ఎంపివో వాజిద్ , ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**- సోషల్ మీడియాతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి.. మెజారిటీ స్థానాలు మనవే..!**
**- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**



హుస్నాబాద్ రూరల్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, హామీల అమలులో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రభుత్వాలు తక్షణమే గద్దె దిగాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం పోతారు గ్రామంలోని శుభం గార్డెన్లో జరిగిన హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల తీరును ఎండగట్టి, వాస్తవాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని గతంలో మాదిరిగా అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కంకరబద్ధులై కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ఫెయిల్యూరని, 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ అమలు చేయకుండా తాత్సరం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, గ్యాస్ రాయితీ డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లో పడటం లేదని, గృహలక్ష్మి ద్వారా ఇండ్లు కట్టించే కార్యక్రమం ఊసే లేదని, ఆసరా పెన్షన్లను ఎప్పుడు పెంచుతారని, రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం మలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళా అకౌంట్లో నెలకు రూ.2500 చొప్పున ఇస్తామన్న హామీ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతులను ఇబ్బంది పెడితే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఇతర అంశాల మీద దృష్టి పెట్టి, స్వీయ లాభం కోసం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న వసూళ్ల పర్వాన్ని, ప్రస్తుతం ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని, తెలంగాణ అస్తిత్వం కోసమే పుట్టిన బీఆర్ఎస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన అఖండ విజయాన్ని అందించడానికి ప్రజలు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరిచి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఎంపీపీ లకవత్ మానస, బిఆర్ఎస్ నాయకులు దుండగల రాజ్యలక్ష్మి, మండల అధ్యక్షుడు గంగం మదన్ మోహన్ రెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల బంగారం.. మెరిసేనా

**- ఏపుగా పెరిగిన పత్తి పంట**
**- మండలంలో 3,120 ఎకరాల్లో సాగు**



మల్హర్ రావు: ఖరీఫ్ సాగులో 40 శాతానికి పైగా పత్తి పంటే సాగవుతుంది. ఈసారి కూడా ఇదే పరిస్థితి. ప్రస్తుతం పూత, కాత దశలో ఉన్న పత్తి మరికొద్ది రోజులు దాటితే కాయ పగిలే దశకు చేరుకోనుంది. పంట ఆశాజనకంగా ఉండడంతో రైతులు దిగుబడిపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల తర్వాత కొద్ది రోజులుగా ఉష్ణో గ్రతలు పెరగడంతో మళ్లీ చిన్నపాటి వర్షాలు కురిస్తే పత్తికి మేలు జరుగుతుందన్న ఆశాభావంలో ఉన్నారు. ప్రధానంగా మండలంలో వర్షాధారంగానే 90 శాతానికి పైగా పంటలు సాగవుతాయి. ఒకవేళ వర్షం కురువకపోతే నీటి తడులు అందించాల్సి వస్తుంది. ఒకట్రెండు తడులు అందిస్తే పత్తి పూత, కాత మరింత పెరిగే అవకాశాలు ఉంటాయి. వ్యవ సాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి రావచ్చని చెబుతున్నారు. అంతకుమించి కూడా వచ్చే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

ధరపైనే ఆశలు..

ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో పత్తి ధరలు ఆశాజన కంగా ఉండడంతో రైతుల్లో హర్షం కనిపిస్తుంది. క్వింటాల్ పత్తికి పెద్దపల్లి, వరంగల్ మార్కెట్లో గరిష్టంగా రూ.7,850, జమ్మికుంటలో రూ.7,800 లభించింది. అయితే పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యే నాటికి మార్కెట్లో ధరల పరిస్థితి ఎలా ఉం టుందో చెప్పలేనిది. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఈసారి పొడువుపింజ పత్తి మద్దతు ధర గతేడాదితో పోల్చితే రూ.500 పెంచింది. మండలంలో దిగుబడి అయ్యే పత్తి పొడువుపింజ కావడంతో రైతులకు మరింత మేలు చేకూరే అవకాశం కనిపిస్తుంది. మార్కెట్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యే నాటికి యంత్రాంగం తగు చర్యలు చేపట్టి రైతులు ధర పరంగా మోసానికి గురికాకుండా చూడాలని అభిప్రాయ పడుతున్నారు. ప్రధానంగా వ్యాపారులంతా బహిరంగ మార్కెట్లో పత్తి ధర ఒక రకంగా ఉంటే మార్కెట్లో దాని కంటే రూ.500 తక్కువే ఉంటుంది. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి, వ్యాపారులు రైతులను మోసాలకు గురిచేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఈ ఏడాదైనా దీన్ని అరికట్టాలి. రైతుకు గిట్టుబాటు ధర లభించేలా యంత్రాంగం చర్యలు చేపట్టాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం

**- నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యం**
**- విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఎన్ వి వేణుగోపాల చారి**




రాయపర్తి: వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కరిస్తున్నామని సిజిఆర్ఎఫ్ 1 చైర్మన్ ఎన్ వి వేణుగోపాల చారి అన్నారు. శనివారం మండల కేంద్రం శివారులోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. వాటి పరిష్కారనికై స్థానిక అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న విద్యుత్ అదాలత్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ వినియోగదారులకు కింది స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే కన్స్యూమర్ గ్రీవెన్స్ సెల్‌కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

ఏపీఈఆర్సీ కమిషన్ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవా లోపాలను పరిష్కరించి తొందరగా న్యాయం చేకూర్చేందుకు విద్యుత్ చట్టం 2003 ప్రకారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక అనేది రైతులకు, వినియోగదారులకు న్యాయం చేకూర్చే విధంగా కృషి చేస్తుందన్నారు. గ్రామ, మండల విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కరంట్ సరఫరాలో తరచూ అంతరాయం, హెచ్చు తగ్గులు, మీటర్ సమస్య, ఎక్కువ బిల్లులు, బిల్లుల పేరులో మార్పు, స్తంభాల మార్పు, లూజ్ లైన్స్ వంటి సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించాలన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. వినియోగదారుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నప్పుడు వారికి నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత సంస్థపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు రమేష్, చరణ్ దాస్, ఎస్ఈ మధుసూదన్ రావు, ఎస్ఏఓ సంజీవ రావు, డిఈ బిక్షపతి, ఏడిఈ రాజు, ఏఈలు రవళి, నిఖిల్, తరుణ్, సబ్ ఇంజనీర్స్ కీర్తన, ముజఫర్, సురేష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ చందుర్తి కి లేనట్టేనా ?

**- రుద్రంగి మార్కెట్ చైర్మన్ కు నాయకుల పోటీ**
**- చందుర్తి, రుద్రంగి నాయకుల కుర్చీల కుస్తీ**
**- గత ప్రభుత్వంలో రుద్రంగికి మొండి చేయి**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వద్ద క్యూ..!**




చందుర్తి: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయా మండలాల వ్యవసాయ మార్కెట్ లకు చైర్మన్ ల ను ఎంపిక చేయడంతో రుద్రంగి వ్యవసాయం మార్కెట్ చైర్మన్ కుర్చీ కోసం ఉమ్మడి మండలంలోని నాయకులు ఉవ్విళ్లు ఊరుతున్నారు. దీంతో ఆ పదవి కోసం నాయకులు పోటీ పడుతున్నారు.వ్యవసాయ మార్కెట్ 2016 వరకు వేములవాడ మార్కెట్ పరిధిలో ఉప మర్కెట్ గా ఉంది గత బిఆరెస్ ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేసి చైర్మన్ లను నియమించింది. దీంతో నామినేటెడ్ పోస్టులకు భారీగా పోటీలు ఏర్పడ్డాయి.

చందుర్తి నుండి ముగ్గురు చైర్మన్ లు

గత బిఆరెస్ ప్రభుత్వం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులను మూడు సార్లు గా చందుర్తి మండల నాయకులకే కట్టబెట్టింది. లింగం పేట కు చెందిన దప్పుల అశోక్ 2016 నుండి 2018 వరకు చైర్మన్ చేశాడు,చందుర్తి కి చెందిన పొన్నాల శ్రీనివాసరావు 2020 నుండి 2023 వరకు, 2023 లో కట్ట లింగం పేటకు చెందిన ఏనుగుల శ్రీనివాస్ ముగ్గురు చందుర్తి మండల కి చెందినవారే కావడం తో రుద్రంగి మండల నాయకులకు మొండిచేయి మిగిలింది .దీంతో అక్కడి నాయకులు నిరాశతో ఉన్నారనే వాదన అప్పట్లో బహిరంగంగనే చర్చ జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రుద్రంగికి అవకాశం వచ్చేనా

గత ప్రభుత్వం లో రుద్రంగి నాయకులకు మార్కెట్ ఛైర్మన్ అవకాశం ఇవ్వకుండ చందుర్తి నాయకులకు మూడు సార్లు అవకాశం ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సొంత మండలం కావడంతో ఈ సారి తమ మండలానికి దక్కించుకోవాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే ఆది వద్ద క్యూ కడుతున్నట్లుగా తెలుస్తుంది.దీంతో ఈ సారి రుద్రంగి మార్కెట్ చైర్మన్ స్థానిక నాయకులకే ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది.

రెండు మండలాల నాయకుల కుస్తీ

చందుర్తి, రుద్రంగి మండలాల నాయకులు చైర్మన్ కుర్చీ కోసం ఎవరికి వారే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.రుద్రంగి నుండిచెలుకల తిరుపతి, మండలం నుండి బొజ్జ మల్లేశం,కనకరాజు,ఈగోళం శ్రీనివాస్, బండారు శేఖర్ మానాల గ్రామానికి చెందిన కొందరు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్వద్దదస్తి వేసుకొనికూర్చున్నారనిస్థానికంగాప్రచారం జరుగుతోంది.

# విద్యారంగ సమస్యలను పరిష్కారించాలి

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**
**- ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్**



వీర్నపల్లి: వీర్నపల్లి మండలకేంద్రానికి వచ్చిన కలెక్టర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ వినతి పత్రం ను శనివారం అందజేశి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలకేంద్రంలో ఉన్న కేజీబివి పాఠశాల వెళ్లే దారికి లోలేవల్ వంతెన లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వంతెన నిర్మించి విద్యార్థుల ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. అలాగే హాస్టల్ కిటికీలు సరిగ్గాలెకపోవడం ద్వారా విద్యార్థిని హాస్టల్ మొదటి అంతస్తూ నుండి దుకడం జరిగిందని, కిటికీలు సరిగ్గలేకపోవడం తో విద్యార్థులు ప్రమాద వశాత్తు క్రింద పడే అవకాశాలు ఉన్నాయని కిటికీలు సరిచేయాలని కోరారు.ఎ ఎన్ ఎం విధ్యార్థులకు హాస్టల్ లోనే ఉండి విద్యార్థులను చూసుకోవాలన్నారు. కేజీబివివెళ్లే దారిలో లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు , మండల కేంద్రంలో ఉన్న కేజీబీవి, మోడల్ స్కూల్ హాస్టల్స్ చుట్టూ పిచ్చి మొక్కలు ఉండటం ద్వారా హాస్టల్స్ లోపలికి విషపూరితమైన పాములు లోపలికి వచ్చే అవకాశాలు ఉన్నాయని పిచ్చిమొక్కలు తొలగిం చి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.మోడల్ స్కూల్లో పూర్తి స్థాయి టీచర్స్ ని నియమించాలన్నారు.విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పలు పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. తక్షణమే కలెక్టర్ ఝ స్పందించి డి పో మేనేజర్ తో మాట్లాడి బస్సులు స్కూల్ సమయనికి నడిపించాలన్నారు

# టీ20లు అస్సలు నచ్చవు.. నాకు ఇష్టమైన ఫార్మాట్ అదే..!



ఈ కాలపు విధ్వంసక ఓపెనర్లలో ట్రావిస్ హెడ్(%ువీఖఱం ఎవఝ%) ఎంత ప్రమాదకరమో తెలిసిందే. క్రీజులో ఉన్నంతసేపు తుఫాన్‌లా చెలరేగే అతడు స్కోర్‌బోర్డును రాకెట్ వేగంతో ఉరికిస్తాడు.

తాజాగా ఇంగ్లండ్‌పై కూడా ఈ డాషింగ్ బ్యాటర్ సుడిగాలి ఇన్నింగ్స్‌లతో అదరగొడుతున్నాడు. అన్నిరకాల షాట్లతో అలరించే హెడ్‌కు ఇష్టమైన ఫార్మాట్ ఏదో తెలుసా.. టెస్టులే. అవును.. ఈ విషయాన్ని అతడే స్వయంగా వెల్లడించాడు.

ఇంగ్లండ్ గడ్డపై వన్డేల్లో శతకంతో మెరిసిన హెడ్ మ్యాచ్ అనంతరం.. 'నాకు టీ20ల కంటే టెస్టు ఫార్మాట్ అంటేనే ఇష్టం' అని చెప్పేశాడు. పొట్టి ఫార్మాట్‌లో పెట్రేగిపోయే అతడేనా ఆ మాట అన్నది అని ఆశ్చర్యపోతున్నారా? అయితే.. ఇది చదవాల్సిందే. 'నేను టీ20ల కంటే టెస్టు క్రికెట్ ఆడడాన్ని ఎక్కువగా ఆస్వాదిస్తాను. టెక్నిక్, పరిస్థితులు.. ఇలా ఏ కోణంలో చూసినా సరే అది చాలా కష్టమైన ఫార్మాట్. టీ20 ఫార్మాట్ దాని కంటే జఠిలమైనది.

పొట్టి క్రికెట్‌లో అత్యధిక స్ట్రయిక్‌రేటుతో బ్యాటింగ్ చేయాలనే ఒత్తిడి ఉంటుంది. స్ట్రయిక్ రేటు 130, 140, 150.. ఇలా ఉండాలి. కానీ, టెస్టుల్లో అలాకాదు. జాలీగా ఆడొచ్చు. అందుకనే టీ20ల కంటే టెస్టులు ఆడడమే తేలిక' అని 30 ఏండ్ల హెడ్ వెల్లడించాడు. ఇప్పటివరకూ 49 టెస్టులు ఆడిన హెడ్ 16, హాఫ్ సెంచరీలు, ఏడు సెంచరీలు బాదాడు. అది కూడా 64.75 స్ట్రయిక్ రేటుతో. అతడి అత్యధిక స్కోర్.. 175.

క్రీజులో హెడ్ కుదురుకున్నాడంటే ఆ రోజు బౌలర్లకు కాళరాత్రే. ఎడాపెడా బౌండరీలతో చెలరేగిపోతాడు. అతడి ఆటకు బలైన జట్లలో భారత్ మొదటిది. అవును.. అన్ని జట్ల మాట ఏమోగానీ టీమిండియా(%ువఝఎ ×అఎఱఴ%) అంటే చాలు హెడ్ శివాలెత్తిపోతాడు. నిరుడు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (%ఔఱజ% 2023) ఫైనల్లో సెంచరీతో టీమిండియా ఆశలపై నీళ్లు చల్లాడు. ఆ తర్వాత వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మరోసారి శతక(137) గర్జనతో ట్రోఫీని అందకుండా చేశాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం సాక్షిగా విధ్వంసక శతకంతో కంగారూలకు ఆరో వరల్డ్ కప్ సాధించి పెట్టాడు హెడ్.

# విడాకుల తర్వాత తొలిసారి కుమారుడితో.. పాండ్యా సంబురం చూశారా..!



పొట్టి ప్రపంచ కప్ హీరో, భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పుత్రోత్సాహంలో మునిగిపోయాడు. ఎందుకో తెలుసా..? దాదాపు రెండు నెలల తర్వాత కుమారుడు అగస్త్య(%అగాస్త్యుర్ఝ%)ను కలిశాడు.

నటాషా స్టాంకోవిక్‌తో విడాకుల తర్వాత పాండ్యా తన వారుసుడు అగస్త్యతో మొదటిసారి విలువైన సమయం గడిపాడు. ప్రస్తుతం ఆ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.

రెండు నెలల తర్వాత కన్నకొడుకును చూసిన పాండ్యా సంబురానికి హద్దే లేకుండా పోయింది. మురిపెంగా అగస్త్యను ఎత్తుకున్న పాండ్యా అతడిని ఆడిస్తూ తాను కూడా ఓ పిల్లాడై పోయాడు. అగస్త్యను ఎత్తుకొని మనసారా నవ్వుతూ తండ్రితనాన్ని ఆస్వాదించాడు. ఈ ఏడాది జూలైలో హార్దిక్, నటాషాలు విడాకులు తీసుకున్నారు. అయితే.. విడిపోవడానికి ఫలానా కారణం అంటూ ఏమీ చెప్పకుండానే బ్రేకప్ చెప్పేసుకున్నారు. అలా నాలుగేండ్ల బంధాన్ని అర్థాంతరంగా ముగించారు. ఆ వెంటనే నటాషా కుమారుడు అగస్త్యను తీసుకొని తన స్వదేశం అయిన సెర్బియాకు వెళ్లింది. దాదాపు రెండు నెలల తర్వాత నటాషా మళ్లీ భారత్‌కు వచ్చింది. ముంబైలో బాయ్‌ఫ్రెండ్‌తో షికారు చేస్తున్న ఫొటోలు వైరల్ అయిన విషయం తెలిసిందే.

శ్రీలంక పర్యటనలో పెద్దగా రాణించని పాండ్యా ఇక టెస్టుల్లో పునరాగమనంపై కన్నేశాడు. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ స్క్వాడ్‌కు ఎంపికవ్వక పోవడంతో అతడు రెడ్ బాల్ క్రికెట్‌పై దృష్టి పెట్టాడు. 2018లో ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడిన అతడు మళ్లీ తెలుపు జెర్సీ వేసుకోవాలనే కసితో ఉన్నాడు.

అందులో భాగంగానే ఈ ఆల్‌రౌండర్ బరోడా(%దీఙతీశీఝ%) జట్టు తరపున దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. తాజాగా అతడు నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేస్తూ కనిపించాడు. 2018లో బరోడాకు ఆడిన పాండ్యా దాదాపు ఐదేండ్ల విరామం తర్వాత మళ్లీ ఆ జట్టుతో కలుస్తాడని సమాచారం.

# టెస్టుల్లో అశ్విన్ మరో ఘనత.. షాక్‌లో ఆస్ట్రేలియా లెజెండ్



సుదీర్ఘ ఫార్మాట్‌లో మ్యాచ్ విన్నర్‌గా పేరొందిన రవిచంద్రన్ అశ్విన్ (%=ఝజఱఎష్ట్రుఱఅఎతీుఱఅ ూంష్ట్రఱఅ%) మరోసారి తన మ్యాజిక్ చూపించాడు. తనకు అచ్చొచ్చిన చెపాక్ టెస్టులో బంగ్లాదేశ్ బ్యాటర్లకు మూడు చెరువుల నీళ్లు తాగించాడు.

మొదట బ్యాటుతో సెంచరీ కొట్టేసిన అతడు.. ఆ తర్వాత ఆరు వికెట్లతో చెలరేగిన తీరు అమోఘం. సంచలన బౌలింగ్‌తో టీమిండియాను విజయ పథాన నడిపిన అశ్విన్ వ్యక్తిగతంగా మరో ఘనత సాధించాడు.

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(%ఔఱజ%) 2024-25లో అత్యధిక సార్లు ఐదు వికెట్ల ప్రదర్శనతో రికార్డు నెలకొల్పాడు. తన పోటీదారుడు అయిన ఆస్ట్రేలియా లెజెండ్ నాథన్ లియాన్(%చీఝ్ష్టుఱఅ ూఎశీఅ%)కు అశ్విన్ భారీ షాకిచ్చాడు. సొంతమైదానం అయిన చెపాక్‌లో అశ్విన్ తన తడాఖా చూపించాడు. తొలి రోజు సెంచరీతో జట్టును ఆదుకున్న అశూ భాయ్.. రెండో ఇన్నింగ్స్‌లో 688తో బంగ్లాదేశ్‌ను బెంబేలెత్తించాడు. దాంతో, డబ్ల్యూటీసీ 2024-25 సైకిల్‌లో 11వసారి అతడు ఐదు వికెట్ల ప్రదర్శనర చేశాడు. ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ లియన్ 10 పర్యాయాలు ఈ ఘనత సాధించాడు.

డబ్ల్యూటీసీలో ఐదు వికెట్ల వీరులు

టెస్టు చాంపియన్‌షిప్ సైకిల్‌లో అశ్విన్ అత్యధికసార్లు ఐదు వికెట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. అతడి తర్వాతి స్థానం లియాన్‌ది కాగా.. భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా నాలుగో స్థానంలో ఉన్నాడు.

1. రవిచంద్రన్ అశ్విన్ (భారత్) %-% 11 పర్యాయాలు.
2. నాథన్ లియాన్ (ఆస్ట్రేలియా) %-% 10 పర్యాయలు.
3. ప్యాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) %-% 8 పర్యాయాలు.
4. జస్ప్రీత్ బుమ్రా (భారత్) %-% 7 పర్యాయాలు.
5. టిమ్ సౌథీ (న్యూజిలాండ్ ) %-% 6 పర్యాయాలు.
6 . జోష్ హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా) %-% 6 పర్యాయాలు.

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో హ్యాట్రిక్ ఫైనల్‌పై కన్నేసిన భారత్ ఆ దిశగా దూసుకెళ్లుతోంది. ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్(%జుఅస్త్రశ్రీఝఅఎ%)ను చిత్తు చేసిన టీమిండియా తాజాగా బంగ్లాదేశ్‌పై భారీ విక్టరీతో అగ్రస్థానంలో నిలిచింది. సెప్టెంబర్ 27న కాన్పూర్‌లో జరిగే రెండో టెస్టులోనూ విజయంతో సిరీస్ పట్టేయాలని రోహిత్ సేన భావిస్తోంది.

# చెపాక్‌లో అద్భుత విజయం.. రెండో టెస్టుకు స్క్వాడ్ ఇదే..!



చెపాక్ టెస్టులో తొలి రోజు నుంచే పట్టుబిగించిన టీమిండియా నాలుగో రోజే మ్యాచ్ ముగించింది. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

తద్వారా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(%ఔఱజ%) పట్టికలో భారత జట్టు అగ్రస్థానాన్ని కాపాడుకుంది. అదే ఊపులో సెప్టెంబర్ 27న జరుగబోయే రెండో టెస్టులో కూడా విజయంపై రోహిత్ సేన కన్నేసింది. అయితే..

కాన్పూర్ వేదికకానున్న ఈ టెస్టులో టీమిండియా ఏ మార్పులు చేయడం లేదు. తొలి టెస్టుకు ఎంపిక చేసిన బృందాన్ని కొనసాగించాలని సెలెక్టర్లు భావించారు. దాంతో, దులీప్ ట్రోఫీలో ఆడుతున్న శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లకు నిరీక్షణ తప్పలేదు.

టీమిండియా స్క్వాడ్ : రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, సిరాజ్, అకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, యశ్ దయాల్.

స్పిన్ ద్వయం జోరు

సుదీర్ఘ విరామం తర్వాత.. అది కూడా స్వదేశంలో టెస్టు సిరీస్ ఆడిన భారత జట్టు అద్భుత విజయం సాధించింది. చెపాక్ స్టేడియంలో రవిచంద్రన్ అశ్విన్(113, 6/88), రవీంద్ర జడేజా(86, 3/58)ల ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టగా.. యువకెరటాలు శుభ్‌మన్ గిల్(119 నాటౌట్), రిషభ్ పంత్(109)లు శతకాలతో విజృంభించారు. 515 పరుగుల ఛేదనలో బంగ్లాదేశ్ రెండు సెషన్లలోనే కుప్పకూలింది.

# పేస్ దెబ్బకు బంగ్లా బేజారు

**- నిప్పులు చెరిగిన బుమ్రా,ఆకాశ్, సిరాజ్**
**- 149 పరుగులకు కుప్పకూలిన బంగ్లాదేశ్**
**- రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 81/3**
**- ప్రస్తుత ఆధిక్యం 308 పరుగులు**




చెన్నై: చెపాక్ పేస్ పిచ్‌పై భారత పేసర్లు బంగ్లాదేశ్ భరతం పట్టారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా (4/50), హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (2/19), అరంగ్రేట సీమర్ ఆకాశ్ దీప్ (2/30) నిప్పులు చెరగటంతో 47.1 ఓవర్లలోనే బంగ్లాదేశ్ 149 పరుగులకు కూప్పకూలింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగుల భారీ ఆధిక్యం సొంతం చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్లలో షకిబ్ అల్ హసన్ (32, 64 బంతుల్లో 5 ఫోర్లు), మెహిది హసన్ మిరాజ్ (27 నాటౌట్, 52 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), లిటన్ దాస్ (22, 42 బంతుల్లో 3 ఫోర్లు), నజ్ముల్ శాంటో (20, 30 బంతుల్లో 3 ఫోర్లు) మాత్రమే 20 ప్లస్ పరుగులు చేయగలిగారు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (33 నాటౌట్, 64 బంతుల్లో 4 ఫోర్లు), రిషబ్ పంత్ (12 నాటౌట్, 13 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) మెరుపులతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 81/3తో ఆడుతోంది. రోహిత్ శర్మ (5), యశస్వి జైస్వాల్ (10), విరాట్ కోహ్లి (17) నిరాశపరిచారు. అంతకముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు ఆలౌటైంది. రవిచంద్రన్ అశ్విన్ (113, 133 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలువగా.. బంగ్లా పేసర్ హసన్ మహ్మద్ (5/83) ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. తొలి టెస్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమ్ ఇండియా 308 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతుంది.

పేస్ త్రయం నిప్పులు

భారత పేసర్లు చెపాక్ పిచ్‌పై నిప్పులు చెరిగారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ నుంచే బుమ్రా బూమ్ బూమ్ మొదలెట్టాడు. షాద్‌మాన్ ఇస్లాం (2)ను క్లీన్‌బౌల్డ్ చేసి వికెట్ల పతనానికి తెర తీశాడు. తొలి సెషన్ ఆఖర్లో బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్ లంచ్ విరామ సమయానికి 9 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసింది. 54 బంతుల్లో 26 పరుగులు చేసి మూడు వికెట్లు కోల్పోయింది. అరంగ్రేట సీమర్ ఆకాశ్ దీప్ కొత్త బంతితో ఖతర్నాక్ ప్రదర్శన చేశాడు. జాకిర్ హసన్ (3), మోమినుల్ హాక్ (0)లను అవుట్ చేసి బంగ్లాదేశ్‌ను కష్టాల్లోకి నెట్టాడు. లంచ్ విరామం తర్వాత బంగ్లాదేశ్ మరో ఐదు వికెట్లు కోల్పోయింది. బుమ్రా, ఆకాశ్‌లకు సిరాజ్ సైతం జతకలిశాడు. ముష్ఫీకర్ రహీమ్ (8), హసన్ మహ్మద్ (9), టస్కిన్ అహ్మద్ (11)లను బుమ్రా అవుట్ చేయగా.. నజ్ముల్ శాంటో (20), నహిద్ రానా (11) కథ సిరాజ్ ముగించాడు. పిచ్ నుంచి పేస్‌కు సహకారం లభించిన సమయంలో సీమర్లు చెలరేగగా.. ఆ తర్వాత స్పిన్నర్ రవీంద్ర జడేజా మాయజాలం చూపించాడు. షకిబ్ అల్ హసన్ (32) వికెట్‌తో బంగ్లాదేశ్ కీలక భాగస్వామ్యాన్ని విడదీశాడు. లిటన్ దాస్ (27)ను సైతం జడేజా తన ఉచ్చులో పడేయగా.. మెహిది హసన్ మిరాజ్ (27 నాటౌట్) అజేయంగా నిలిచాడు. 47.1 ఓవర్లలో 149 పరుగులకే బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. 227 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో బంగ్లాదేశ్ ఫాలోఆన్ ప్రమాదంలో పడింది. కానీ భారత కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి బ్యాటింగ్ చేసేందుకు మొగ్గు చూపాడు.

ఆ ముగ్గురు విఫలం

తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగుల భారీ ఆధిక్యం సాధించిన ఆనందం భారత శిబిరంలో ఎంతోసేపు నిలువలేదు. తొలి ఇన్నింగ్స్ అర్థ సెంచరీ హీరో యశస్వి జైస్వాల్ (10) సహా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (5), విరాట్ కోహ్లి (17, 37 బంతుల్లో 2 ఫోర్లు) వేగంగా పెవిలియన్‌కు చేరుకున్నారు. టస్కిన్ అహ్మద్ ఓవర్లో రోహిత్ నిష్క్రమించగా.. యశస్విని నహిద్ రానా సాగనంపాడు. రెండు బౌండరీలతో దూకుడుగా ఆడిన విరాట్ కోహ్లి స్పిన్నర్ మెహిది హసన్‌కు చిక్కాడు. మెహిది ఓవర్లో ఎల్బీగా నిష్క్రమించాడు. నిజానికి బంతి కోహ్లి బ్యాట్‌కు ఎడ్జ్ అయినా.. విరాట్ సమీక్ష కోరలేదు. డీఆర్ఎస్ తీసుకుని ఉంటే విరాట్ కోహ్లి క్రీజులో కొనసాగేవాడు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (33 నాటౌట్), రిషబ్ పంత్ (12 నాటౌట్) నాల్గో వికెట్‌కు అజేయంగా 14 పరుగులు జోడించారు. రెండో ఇన్నింగ్స్‌లో 81 పరుగులతో కలిపి భారత్ ప్రస్తుతం 308 పరుగుల ముందంజలో కొనసాగుతుంది.

# పంత్, గిల్ శతక మోత

**- సెంచరీలతో కదం తొక్కిన యువ బ్యాటర్లు**
**- భారత్ రెండో ఇన్నింగ్స్ 287/4 డిక్లేర్డ్**
**- బంగ్లాదేశ్ లక్ష్యం 515, ప్రస్తుతం 158/4**

చెన్నై: చెపాక్ టెస్టులో టీమ్ ఇండియా విజయానికి చేరువైంది!. బ్యాట్‌తో, బంతితో తిరుగులేని ప్రదర్శన కనబరుస్తున్న భారత్ నాల్గో రోజే గెలుపు గీత దాటేందుకు సిద్ధమవుతోంది. యువ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్, 176 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లు), రిషబ్ పంత్ (109, 128 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్స్‌లు) శతక మోగించారు. దీంతో బంగ్లాదేశ్ ముంగిట 515 పరుగుల కొండంత లక్ష్యం నిలిచింది. మరో రెండున్నర రోజుల ఆట మిగిలి ఉండగా ఛేదన షురూ చేసిన బంగ్లాదేశ్ అశ్విన్ స్పిన్ మాయకు అప్పుడే నాలుగు వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ నజ్ముల్ హొసేన్ శాంటో (51 నాటౌట్, 60 బంతుల్లో 4 ఫోర్లు 3 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీతో బంగ్లాదేశ్ పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ ఛేదనలో 37.2 ఓవర్లలో 158/4 పరుగులు చేసింది.

అశ్విన్ మాయ

515 పరుగుల లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ దూకుడు చూపించింది. ఓపెనర్లు జాకిర్ హసన్ (33), షాద్‌మ్యాన్ ఇస్లామ్ (35)లు తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించారు. పిచ్ నుంచి సహకారం లేకపోయినా పేస్ దళపతి బుమ్రా తొలి బ్రేక్ అందించాడు. జాకిర్ హసన్‌ను సాగనంపి వికెట్ల వేటకు తెరతీశాడు. ఆ తర్వాత ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ మాయజాలం చూపించాడు. ఓ ఎండ్‌లో నజ్ముల్ శాంటో (51 నాటౌట్) పేస్, స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. అజేయ అర్థ సెంచరీతో కెప్టెన్ ముందుండి నడిపించాడు. కానీ మరో ఎండ్‌లో అశ్విన్ మాయ చేశాడు. ఇస్లామ్, మోమినుల్ హాక్ (13) సహా ముష్ఫీకర్ రహీమ్ (13)లను అశ్విన్ అవుట్ చేశాడు. శాంటో, షకిబ్ (5 నాటౌట్) అజేయంగా క్రీజులో నిలిచారు. భారత్ విజయానికి మరో ఆరు వికెట్ల దూరంలో నిలువగా.. బంగ్లాదేశ్‌కు మరో 357 పరుగులు అవసరం. బ్యాటర్లలో లిటన్ దాస్, మెహిది హసన్ మిరాజ్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉంది.

ఆ ఇద్దరు శతక్కొట్టారు

ఓవర్‌నైట్ స్కోరు 81/3తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. యువ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (119 నాటౌట్), రిషబ్ పంత్ (109) శతకాలతో వేగంగా పరుగులు పిండుకుంది. ఓ ఎండ్‌లో పంత్ ధనాధన్ దంచికొట్టగా.. మరో ఎండ్‌లో గిల్ సమయోచిత ఇన్నింగ్స్ నమోదు చేశాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 88 బంతుల్లోనే పంత్ అర్థ సెంచరీ సాధించాడు. 124 బంతుల్లో సెంచరీ బాదిన పంత్.. రీ ఎంట్రీని ఘనంగా చాటాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో అర్థ సెంచరీ అందుకున్న గిల్.. 161 బంతుల్లో శతకం సాధించాడు. స్పిన్నర్లు, పేసర్లపై పంత్ విలక్షణ షాట్లతో అలరించగా.. గిల్ ఆఖరు వరకు అజేయంగా నిలిచాడు. కెఎల్ రాహుల్ (22 నాటౌట్) నాలుగు ఫోర్లతో మెరిశాడు. 64 ఓవర్లలో 4 వికెట్లకు 287 పరుగులు చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను 514 పరుగుల ఆధిక్యంతో డిక్లరేషన్ ప్రకటించింది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : 376/10

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ : 149/10

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**